
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 55, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 28 - మే - 2026 , వెల రూ.5/-

## పోస్టల్ విధానం రద్దు.. ఇకపై పెన్షన్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ

### అర్హులైన వారికి కొత్త పెన్షన్ల మంజూరుకు మొదటి ప్రాధాన్యత

- పంచాయతీ సిబ్బందికి తీపి కబురు చెప్పిన రేవంత్ సర్కారు
- రాష్ట్రంలోని 50 వేల మంది పంచాయతీ సిబ్బందికి ఒకటో తారీఖునే జీతాలు
- జీతాల కోసం ప్రతినెలా రూ. 50 కోట్ల ప్రత్యేక నిధుల విడుదల
- గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పిస్తూ కీలక నిర్ణయం



హైదరాబాద్: రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలంగాణ ప్రభుత్వం తీపికబురు అందించింది. సుమారు 50 వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా ఒకటో తారీఖునే జీతాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐఏఎస్ అధికారులకు సమయానికి జీతాలు అందినట్లే, క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ సిబ్బందికీ వేతనాలు అందాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మిగతా 2 లో



### సింగరేణిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు..
## కాంగ్రెస్ నేతలు సీరియస్

- 'బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలు చట్ట వ్యతిరేకం
- సుమన్‌ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
- టీబీజీకేఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి మిలిటెంట్ తరహా కార్యకలాపాలు చేయాలి
- కాంగ్రెస్ పాలన మూడేళ్లకు చేరుకుంటున్న తరుణంలో, గట్టిగా ఒత్తిడి తెస్తేనే కార్మిక వర్గం తమ వైపు నిలుస్తుంది

### అత్తామామలు మౌనంగా ఉన్నారని
## వేధింపుల కేసు కుదరదు: సుప్రీంకోర్టు




- నైతికంగా తప్పైనా దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణించలేం
- భర్త కుటుంబంపై సాధారణ ఆరోపణలను తోసిపుచ్చిన కోర్టు
- మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ వరకట్న వేధింపుల కేసు కొట్టివేత



### ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు
## ప్రధాని మోదీ కీలక సూచనలు
## నిత్యం తగినంత నీరు తాగాలన్న ప్రధాని నరేంద్రమోదీ

- వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచన
- వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయవద్దని సూచన

ఢిల్లీ: దేశంలోని చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు కీలక సూచనలు చేశారు. తీవ్రమైన వేడి పరిస్థితుల్లో మిగతా 2 లో

### 42 మంది పెళ్లికొడుకులు రెడీ...
## ఒక్క పెళ్లికూతురు లేదు... కొత్త స్కాం!





- మధ్యప్రదేశ్‌లో సామూహిక వివాహం పేరుతో భారీ మోసం
- పెళ్లి మండపానికి చేరుకున్న 42 మంది వరులకు షాక్
- రిజిస్ట్రేషన్ ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేసిన ముఠా

### హైదరాబాద్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..
## ఒక్కరోజులోనే రూ.4,117 కోట్ల విలువైన భూములకు విముక్తి

### కోకాపేట, ఖానామెట్ ప్రాంతాల్లోని చెరువు కబ్జాలను అడ్డుకున్న హైడ్రా

- ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలు చేపట్టిన అక్రమ నిర్మాణాల బట్టబయలు
- ఒక్క కోకాపేటలోనే రూ.3,000 కోట్లకు పైగా విలువైన భూములకు విముక్తి
- కబ్జాకు గురైన చెరువులను, రోడ్డు స్థలాలను స్వాధీనం చేసుకుని కంచె ఏర్పాటు



హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్, మిగతా 2 లో




### కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఉత్కంఠ..
## 'తర్వాత మాట్లాడతానన్న సిద్ధరామయ్య
## కర్ణాటకలో నాయకత్వ మార్పుపై తీవ్రస్థాయిలో ఊహాగానాలు

- అన్ని విషయాలపై మాట్లాడతానన్న సీఎం సిద్ధరామయ్య
- డిప్యూటీ సీఎం శివకుమార్‌కు మద్దతుగా కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- సిద్ధరామయ్య రాజీనామా ఖాయమంటూ బీజేపీ నేతల ఆరోపణలు
- నాయకత్వ మార్పుపై ఇప్పటికీ మౌనంగానే కాంగ్రెస్ అధిష్ఠానం

కర్ణాటక: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పుపై ఊహాగానాలు తీవ్రస్థాయికి చేరాయి. కాంగ్రెస్ అధిష్ఠానంతో భేటీ కోసం ఢిల్లీ వెళ్లి తిరిగి వచ్చిన సీఎం సిద్ధరామయ్య, నాయకత్వ మార్పు ప్రచారంపై స్పందిస్తూ.. మిగతా 2 లో

## టీ-వర్క్స్‌ను తీసుకొచ్చింది కేసీఆరే


### తెలంగాణలో ఆ బీజం ఎన్నో ఏళ్ల క్రితమే కేసీఆర్ నాయకత్వంలో పడింది

- స్టార్టప్‌లకు కేవలం మాటల ప్రోత్సాహం కాదు..
- ప్రపంచ స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అత్యాధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది నాటి భారాస ప్రభుత్వం
- 'ఎక్స్'లో కేటీఆర్
- 'కేసీఆర్ ఆలోచనల్లో పుట్టి, యువత చేతుల్లో సాంకేతిక శక్తిగా మారిన గొప్ప వేదిక ఇది



హైదరాబాద్: తెలంగాణ భవిష్యత్తును ప్రపంచానికి పరిచయం చేసిన విజన్ పేరు టీ-వర్క్స్ అని... దాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చింది కేసీఆరే అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు మిగతా 2

### ఓటరు జాబితాలో పేరు లేకపోతే
## పౌరసత్వం పోయినట్లు కాదు: సుప్రీంకోర్టు




- ఈసీ పరిధి కేవలం ఎన్నికల వరకే
- తొలగించిన పేర్లను కేంద్రానికి పంపాలని ఆదేశం
- హోం శాఖ ఆధ్వర్యంలో పౌరసత్వ విచారణ
- పౌరులని తేలితే ఓటు హక్కు పునరుద్ధరణ

### 8వ పే కమిషన్: వేతన సవరణలో
## సరికొత్త ఫార్ములా..

### ఉద్యోగుల జీతాలు 400 శాతం పెంచే ప్రతిపాదన

- 8వ పే కమిషన్ ముందు రైల్వే ఉద్యోగ సంఘం సంచలన ప్రతిపాదన
- వివిధ పే లెవెల్స్‌కు వేర్వేరు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లు అమలు చేయాలని డిమాండ్
- కొందరికి 400 శాతానికి పైగా జీతాలు పెరిగే అవకాశం
- ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, ద్రవ్యోల్బణంపై దీని ప్రభావంపై విస్తృత చర్చ
- జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా కమిషన్ సంప్రదింపులు

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ కోసం ఏర్పాటు చేసిన 8వ పే కమిషన్ కార్యకలాపాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కేవలం జీతాలు, పెన్షన్ల పెంపునకు పరిమితం కాకుండా, ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం ఎంతవరకు నెరవేర్చగలదనే ఆర్థిక చర్చకు ఇది దారితీసింది. ముఖ్యంగా, సీనియర్ ఉద్యోగుల జీతాలను ఏకంగా 400 శాతానికి పైగా పెంచే మిగతా 2 లో







### "గొడ్డలి పార్టీ అంటేనే సైకోకి కోపం వచ్చింది అంట


మాది గూగుల్ -- మీది గొడ్డలి
మాది ఫైటర్ జెట్స్ -- మీది ఫ్యాక్షన్
మాది కియా -- మీది కిడ్నాప్.

- నీది టెన్త్ పేపర్ కొట్టేసిన హిస్టరీ.. నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ: నారా లోకేశ్
- మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్ అన్న లోకేశ్
- భవిష్యత్తును ముందుగానే చూసే లీడర్ చంద్రబాబు అని కితాబు
- ఇకపై ప్రతి ఎన్నికలో మనమే గెలవాలని పార్టీ శ్రేణులకు పిలుపు

## గొడ్డలి పార్టీకి, టీడీపీకి పోలికే లేదు
## వారిది విధ్వంసమైతే మనది అభివృద్ధి

### స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపు

- ★ గొడ్డలి పార్టీకి నెవర్ అగైన్.. ఇగోలకు పోవద్దు.. అభివృద్ధి మంత్రం మనది
- ★ ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశామని వెల్లడి
- ★ విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ
- ★ ఆరోగ్యకర, సంపన్న, సంతోష ఏపీ నిర్మాణమే కూటమి లక్ష్యమన్న సీఎం



అమరావతి: తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వారిది విధ్వంసకర పాలన అయితే, తమది అభివృద్ధి మంత్రమని స్పష్టం చేశారు. పేదలకు కావాల్సింది సంక్షేమమే తప్ప గొడ్డలివేట్లు కాదని, యువతకు ఉద్యోగాలు కావాలి కానీ గొడ్డలిపోట్లు కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. "వేట కొడవళ్ల నుంచి గొడ్డలి పార్టీగా మారడం వారి విధానం. ఐటీ నుంచి క్వాంటం వైపు ఎదగడం మన విధానం. బోత్ ఆర్ నాట్ సేమ్" అంటూ టీడీపీ, వైసీపీల మధ్య ఉన్న తేడాను వివరించారు. గొడ్డలి పార్టీ చేసే కుయుక్తులకు భయపడబోమని, ఎన్ని ప్రయత్నాలు చేసినా టీడీపీని అడ్డుకోలేరని హెచ్చరించారు. మిగతా 2 లో

## అత్తామామలు మౌనంగా ఉన్నారని వేధింపుల కేసు కుదరదు: సుప్రీంకోర్టు

ఢిల్లీ: భార్యాభర్తల మధ్య జరిగే గొడవల్లో అత్తమామలు మౌనంగా ఉన్నంత మాత్రాన వారిపై వరకట్న వేధింపుల కేసులు పెట్టలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నైతికంగా ఆ ప్రవర్తన తప్పు కావచ్చు కానీ, దాన్ని క్రిమినల్ నేరంగా పరిగణించలేమని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. భర్త కుటుంబ సభ్యులందరినీ గుడ్డిగా కేసుల్లోకి లాగడం సరికాదని పేర్కొంది.

నిర్దిష్ట ఆధారాలు ఉంటేనే.. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కె. సింగ్‌తో కూడిన ధర్మాసనం ఈ కీలక తీర్పును వెలువరించింది. భర్తకు మద్దతు ఇచ్చారనో, గొడవల్లో జోక్యం చేసుకోలేదనో లేదా సర్దుకుపోవాలని సలహా ఇచ్చారనో చెప్పి కుటుంబ సభ్యులపై క్రిమినల్ చట్టాలను ప్రయోగించలేమని కోర్టు స్పష్టం చేసింది. నేరంలో వారి ప్రత్యక్ష భాగస్వామ్యం లేదా నిర్దిష్టమైన పాత్ర ఉంటే తప్ప కేవలం సాధారణ ఆరోపణలతో అత్తమామలను దోషులుగా నిలబెట్టలేమని ధర్మాసనం వివరించింది.

మధ్యప్రదేశ్‌లోని గుణా ప్రాంతానికి చెందిన ఓ మహిళ తన భర్త, అత్తమామలపై పెట్టిన వరకట్న వేధింపుల కేసును సుప్రీంకోర్టు ఈ సందర్భంగా కొట్టివేసింది. సదరు మహిళ తన అత్తమామలపై ఎలాంటి నిర్దిష్టమైన ఆరోపణలు చేయలేదని కోర్టు గుర్తించింది. విఫలమైన వివాహ బంధంలో మహిళ పడే వేదనను తక్కువ చేసి చూడలేమని చెబుతూనే ఇలాంటి వైవాహిక వివాదాల కేసులను విచారించేటప్పుడు కింది కోర్టులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని, ఆరోపణలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించింది.

వైవాహిక వివాదాల్లో తీవ్రమైన భావోద్వేగాలు, వ్యక్తిగత కక్షలు దాగి ఉంటాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఇలాంటి సమయాల్లో కేవలం భర్తపైనే కాకుండా, గొడవలతో ఎలాంటి సంబంధం లేని అతని కుటుంబ సభ్యులందరినీ కేసుల్లో ఇరికించే ధోరణి ఎక్కువగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. నిందితులుగా చేర్చిన వారు నిజంగానే క్రూరత్వానికి పాల్పడ్డారా? లేదా? అదనపు కట్నం కోసం వేధించారా అనేదానికి పక్కా ఆధారాలు ఉండటం చట్టప్రకారం ముఖ్యమని కోర్టు స్పష్టం చేసింది.

## టీ-వర్క్స్‌ను తీసుకొచ్చింది కేసీఆరే

హైదరాబాద్: తెలంగాణ భవిష్యత్తును ప్రపంచానికి పరిచయం చేసిన విజన్ పేరు టీ-వర్క్స్ అని... దాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చింది కేసీఆరే అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. 'ఎక్స్'లో ఆయన టీ-వర్క్స్ పురోగతిపై స్పందించారు. 'కేసీఆర్ ఆలోచనల్లో పుట్టి, యువత చేతుల్లో సాంకేతిక శక్తిగా మారిన గొప్ప వేదిక ఇది. స్టార్టప్‌లకు కేవలం మాటల ప్రోత్సాహం కాదు.. ప్రపంచ స్థాయి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అత్యాధునిక టెక్నాలజీ, ఇన్నోవేషన్‌లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది నాటి భారాస ప్రభుత్వం. నేడు దేశం మొత్తం డ్రోన్లు, డిఫెన్స్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ గురించి మాట్లాడుతుండగా, తెలంగాణలో ఆ బీజం ఎన్నో ఏళ్ల క్రితమే కేసీఆర్ నాయకత్వంలో పడింది. టీ-వర్క్స్ అనేది ఒక భవనం కాదు. తెలంగాణ యువత కలలకు రెక్కలు తొడిగిన ప్రయోగశాల. మేక్ ఇన్ తెలంగాణ అనే ఆత్మవిశ్వాసానికి ప్రతీక. దేశంలోనే అతిపెద్ద ప్రొటోటైపింగ్ సెంటర్‌ను తీసుకొచ్చి.. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టిన దూరదృష్టి కేసీఆర్‌దే. ఇప్పుడు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న ఈ సంస్థ తెలంగాణ అభివృద్ధి ఎంత ముందుచూపుతో సాగిందో మరోసారి నిరూపిస్తోంది" అని కేటీఆర్ వివరించారు.

## చంద్రబాబును ఎదుర్కోవాలి.. ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరాలి

అమరావతి: ఏపీలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత జగన్ పూర్తిస్థాయిలో దృష్టి సారించారు. ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేసే క్రమంలో నియోజకవర్గ ఇంఛార్జిలకు ఆయన తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఒక్క స్థానంలోనైనా ఎన్నిక ఏకగ్రీవమైతే, దానిని పూర్తిగా ఆ ఇంఛార్జి వైఫల్యంగానే పరిగణిస్తానని తేల్చిచెప్పారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, సమన్వయకర్తలు, ఇంఛార్జిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ కుట్రలను ఎదుర్కొని ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. "ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఇబ్బందులు పెట్టినా కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిచోటా వైసీపీ జెండా ఎగరేయాలి. ఎక్కడైనా ఏకగ్రీవం జరిగిందంటే మాత్రం నేను చాలా సీరియస్‌గా తీసుకుంటా. ఇది మళ్లీ మళ్లీ చెబుతున్నా. అలా జరిగితే అది నియోజకవర్గ ఇంఛార్జి ఫెయిల్యూర్‌గానే భావిస్తా" అని జగన్ స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక, వారికి ఇవ్వాల్సిన భరోసాపై కూడా జగన్ దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎస్సీలు బలంగా ఉన్న గ్రామాల్లో వారి నుంచే అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించారు. పోటీ చేసే అభ్యర్థులకు పార్టీ, ఇంఛార్జి అండగా ఉన్నారనే ధైర్యాన్ని కల్పించాలని, అలా చేస్తేనే అసెంబ్లీ ఎన్నికల్లో వారు మనకు అండగా నిలుస్తారని వివరించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తించి, ఎన్నికల బరిలోకి దింపాలని ఆదేశించారు. చంద్రబాబు ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని జగన్ నేతలకు సూచించారు. ఇందుకోసం 'వెన్నుపోటు రెండేళ్లు' పేరుతో రూపొందించిన బుక్‌లెట్‌ను ప్రతి ఇంటికీ చేరవేయాలని ఆదేశించారు. ప్రభుత్వ లోపాలపై ఇంటింటా చర్చ జరిగేలా చేయడం ద్వారా ప్రజలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరగబడతారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని నేతలకు స్పష్టం చేశారు.

## 42 మంది పెళ్లికొడుకులు రెడీ... ఒక్క పెళ్లికూతురు లేదు... కొత్త స్కాం!

మధ్యప్రదేశ్: మధ్యప్రదేశ్‌లోని దేవాస్‌లో ఒక సామూహిక వివాహం పేరుతో భారీ మోసం వెలుగుచూసింది. ఓ ఇంటి వాళ్లమవుతామన్న ఆశతో ఆదివారం నాడు పెళ్లి మండపానికి చేరుకున్న 42 మంది వరులు, వారి కుటుంబ సభ్యులకు తీవ్ర పరాభవం ఎదురైంది. అక్కడ వధువులు గానీ, వివాహ వేడుకకు సంబంధించిన ఏర్పాట్లు గానీ లేకపోవడంతో వారంతా షాక్‌కు గురయ్యారు. తాము మోసపోయామని గ్రహించి లబోదిబోమన్నారు. వివరాల్లోకి వెళితే.. విదిశ జిల్లాకు చెందిన ముఖేశ్, అతని భార్య సునీతా దాస్ బైరాగి నేతృత్వంలోని మధ్యవర్తుల ముఠా ఈ మోసానికి పాల్పడింది. ఇండోర్‌లోని మాతృ ఛాయా ఆశ్రమం నుంచి అనాథ యువతులతో పెళ్లిళ్లు జరిపిస్తామని నమ్మబలికారు. ఒక్కో వరుడి నుంచి రూ.15,000 నుంచి రూ.25,000 వరకు 'రిజిస్ట్రేషన్ ఫీజు' పేరుతో వసూలు చేశారు. యువకులను నమ్మించడానికి ఇంటర్‌నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసిన మోడల్స్ ఫోటోలను చూపించారు. పెళ్లి బట్టలు, ఇతర ఖర్చులన్నీ తామే చూసుకుంటామని, వరులు సాధారణ దుస్తుల్లో వస్తే చాలని చెప్పడంతో చాలామంది వారి మాటలు నమ్మారు. చుట్టుపక్కల జిల్లాల నుంచి కొందరు కార్లు అద్దెకు తీసుకుని, బంధువులతో సహా దేవాస్‌లోని పెళ్లి వేదికకు చేరుకున్నారు. అయితే, తీరా అక్కడికి వచ్చాక నిర్వాహకులు ఎవరూ కనిపించలేదు. వారి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి ఉన్నాయి. దీంతో ఆ ప్రాంతమంతా బాధితుల ఆవేదనతో నిండిపోయింది. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితులైన ముఖేశ్, అతని భార్యను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. అయితే, సామాజికంగా పరువు పోతుందనే భయంతో కేవలం 10 కుటుంబాలు మాత్రమే ఇప్పటివరకు అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన గ్రామీణ ప్రాంతాల్లో పెళ్లిళ్ల కోసం ఎదురుచూస్తున్న యువకుల బలహీనతను ఆసరాగా చేసుకుని జరుగుతున్న వ్యవస్థీకృత మోసాలకు అద్దం పడుతోంది.

## ఓటరు జాబితాలో పేరు లేకపోతే పౌరసత్వం పోయినట్లు కాదు: సుప్రీంకోర్టు

ఢిల్లీ: ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సమర్థించిన సుప్రీంకోర్టు పౌరసత్వంపై కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ప్రక్రియపై దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం ఓటరు జాబితా నుంచి వ్యక్తి పేరు తొలగించినంత మాత్రాన పౌరసత్వం రద్దయినట్లు కాదని స్పష్టం చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఓటరు జాబితా సవరణ కేవలం ఎన్నికల్లో పాల్గొనేందుకు మాత్రమే పరిమితమని పేర్కొంది. ఓటరు జాబితాలో పేరు చేర్చాలా? వద్దా? అని నిర్ణయించే అధికారం మాత్రమే ఎన్నికల సంఘానికి ఉందని స్పష్టం చేసింది. అంతేకానీ ఒక వ్యక్తి పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు ఈసీకి లేదని తెలిపింది. పౌరసత్వంపై అనుమానంతో ఓటరు జాబితా నుంచి తొలగించిన వారి పేర్లను మాత్రం కేంద్ర హోం శాఖకు పంపాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ఈ వివరాలను నాలుగు వారాల్లోగా కేంద్ర ప్రభుత్వానికి అప్పగించాలని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో గత కొంతకాలంగా ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు తెరపడింది. కేంద్ర ప్రభుత్వం ఈ వివరాలను అందుకున్న తర్వాత పౌరసత్వ చట్టం 1955 ప్రకారం ఆయా వ్యక్తుల పౌరసత్వ క్లెయిములపై విచారణ జరపాలని కోర్టు పేర్కొంది. తదుపరి అసెంబ్లీ లేదా స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే ఈ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఒకవేళ విచారణలో వారు భారత పౌరులని తేలితే వెంటనే వారి పేర్లను మళ్లీ ఓటరు జాబితాలో పునరుద్ధరించాలని సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.

## కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఉత్కంఠ..

అన్ని విషయాల గురించి గురువారం వివరంగా మాట్లాడతానని తెలిపారు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో నెలకొన్న ఉత్కంఠ మరింత పెరిగింది. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించిన అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పుపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. "తర్వాత మాట్లాడతా. అన్ని విషయాలు రేపు చెబుతా" అంటూ దాటవేశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీలోనే భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. మంత్రి కేహెచ్ మునియప్ప మాట్లాడుతూ.. సిద్ధరామయ్య ఒక ప్రజా నాయకుడని, రేపు సీఎం ఇచ్చే అల్పాహార విందు తర్వాత నాయకత్వ అంశంపై స్పష్టత వస్తుందని అన్నారు. అయితే, ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ మాత్రం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్న తన డిమాండ్‌కు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. అయితే, సిద్ధరామయ్య రేపు గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరినట్లు తనకు సమాచారం ఉందని మరో ఎమ్మెల్యే హెచ్‌డీ తమ్మయ్య చెప్పడం ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చింది. ఈ పరిణామాలపై ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అధిష్ఠానమే అంగీకరించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఆరోపించారు. సిద్ధరామయ్య గురువారం లేదా శుక్రవారం రాజీనామా చేయవచ్చని, ఆయన హయాంలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని విమర్శించారు. అయితే, కర్ణాటక రాజకీయాల్లో ఇంతటి ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# గొడ్డలి పార్టీకి, టీడీపీకి పోలికే లేదు వారిది విధ్వంసమైతే మనది అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వ వైఫల్యాలు.. ప్రస్తుత ప్రభుత్వ చర్యలు

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనక్కి వెళ్లిపోయిందని చంద్రబాబు ఆరోపించారు. "విశాఖలో రైల్వే జోన్ కోసం కనీసం 52 ఎకరాల భూమిని కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం వారిది. కూటమి అధికారంలోకి వచ్చాకే రైల్వే జోన్‌ను సాధించుకున్నాం" అని తెలిపారు. గత పాలకులు రూ.32 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారని, డిస్కమ్‌లను రూ.1.35 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచబోమని మాటిచ్చామని, ఇప్పుడు కూడా అదే మాట మీద ఉన్నామని, తొలిసారిగా విద్యుత్ ఛార్జీలకు సంబంధించి ట్రూ డౌన్ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. గుంతలు పడ్డ రోడ్లను బాగుచేయడంతో పాటు, 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించామని వివరించారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు..

భూ వివాదాలకు కారణమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని, రికార్డులు ట్యాంపర్ కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకున్నామని చంద్రబాబు వెల్లడించారు. నాలా యాక్టును కూడా రద్దు చేసి, ఇప్పుడు రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఏర్పడిన ఇంధన కొరత, ఆక్వా రంగ సంక్షోభాన్ని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు హామీ ఇచ్చారు.

### కేడర్‌కు భరోసా.. భవిష్యత్ కార్యాచరణ

దేశంలో ఏ పార్టీకి లేని బలమైన కేడర్ టీడీపీకి ఉందని, పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని చంద్రబాబు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం లాంటిదని, ఇక్కడ శిక్షణ పొందిన వారే అన్నిచోట్లా రాణిస్తున్నారని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటికే రూ.160 కోట్లు ఖర్చు చేశామని, "మై హెల్త్ యాప్" ద్వారా వారి ఆరోగ్య బాధ్యతను కూడా పార్టీ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు.

### స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి..

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఏ ఎన్నికైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, నేతలు ఇగోలకు పోకుండా మిత్రపక్షాలతో సమన్వయంతో ముందుకు సాగాలని హితవు పలికారు. "ఆరోగ్యకర, సంపన్న, సంతోష ఏపీ" (హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ) నిర్మాణమే తమ లక్ష్యమని, మహానాడు సాక్షిగా తెలుగు జాతి కోసం పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. 2024 ఎన్నికల విజయాన్ని మళ్లీ పునరావృతం చేసేలా అందరూ కలిసి పనిచేయాలని కోరారు.

## "గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట

అమరావతి: తెలుగుదేశం పార్టీ పండుగలా జరుపుకునే మహానాడు వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో హైబ్రిడ్ మోడల్ లో వేడుకలు కొనసాగుతున్నాయి. వేడుకల సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ మాట్లాడుతూ పార్టీ అధినేత చంద్రబాబుపై ప్రశంసల జల్లు కురిపించారు. విజనరీ లీడర్ సీబీఎన్ అని కొనియాడారు. "ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మూడు అక్షరాలు చెబితే గౌరవం దక్కుతుంది. ఆ మూడు అక్షరాల బ్రాండ్ సీబీఎన్. ఈ సౌండ్ తాడేపల్లి ప్యాలస్‌కు వినపడాలి.. టీమ్ 11 టీవీలో మహానాడు చూస్తుంది. ఒక్కరితో అయితే పోటీ పడగలం. కానీ ఆయనలో 25 ఏళ్ళ కుర్రాళ్లు ముగ్గురు ఉన్నారు. ఆయన జెట్ స్పీడ్‌లో వెళ తుంటారు. ఆయన స్పీడ్ అందుకోవడానికి మనం కష్టపడుతున్నాం. అప్పుడు కియా... ఇప్పుడు ఫైటర్ జెట్స్. అప్పుడు ఐటీ.. ఇప్పుడు ఏఐ. అప్పుడు హైటెక్ సిటీ.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ. అప్పుడు సైబరాబాద్... ఇప్పుడు అమరావతి. భవిష్యత్తును ముందుగానే చూసే విజనరీ మన లీడర్ సీబీఎన్. స్త్రీశక్తిని మహా శక్తిగా మార్చింది, మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది, డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చింది, తన తల్లి పడిన కష్టం మరే తల్లి పడకూడదని దీపం పథకం ప్రవేశపెట్టింది, మహిళలను బస్ కండక్టర్స్ చేసింది మన సీబీఎన్. దేశంలోనే మొదటి మహిళా స్పీకర్‌గా ప్రతిభా భారతిని నియమించింది మన సీబీఎన్. ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి లాస్ట్ డేట్ అని చెప్పిన దమ్మున్న నాయకుడు మన సీబీఎన్" అని లోకేశ్ ఉద్ఘాటించారు. తెలుగుదేశంలో కార్యకర్తే అధినేత అని లోకేశ్ అన్నారు.. 2019 నుంచి 2024 వరకు పసుపు సైన్యం చేసిన పోరాటం ఒక చరిత్ర. మనం కొట్టిన దెబ్బకి వై నాట్ 175 కాస్తా టీమ్ 11 అయిందని ఎద్దేవా చేశారు. ఒకే రాష్ట్రం -- ఒకే రాజధాని -- అభివృద్ధి వికేంద్రీకరణ మన విధానమని చెప్పారు. దేశవ్యాప్తంగా వచ్చే పెట్టుబడుల్లో ఈరోజు 25 శాతం ఆంధ్రప్రదేశ్ కు వస్తున్నాయని తెలిపారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, ఫైటర్ జెట్ ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయని చెప్పారు.

"గొడ్డలి పార్టీ అంటే సైకోకి కోపం వచ్చింది అంట. మాది గూగుల్ -- మీది గొడ్డలి. మాది ఫైటర్ జెట్స్ -- మీది ఫ్యాక్షన్. మాది కియా -- మీది కిడ్నాప్. బాబాయిని చంపింది గొడ్డలితో కాదా? తల్లిని ఇంటి నుండి బయటకు గెంటింది నిజం కాదా? చెల్లికి అన్యాయం చేసి ఆస్తులు కొట్టేసింది నిజం కాదా? అందుకే గొడ్డలి పార్టీ అంటున్నాం" అని చెప్పారు. "నిజం గడప దాటే లోగాని అబద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది. బాబాయిని చంపి కత్తి బాబుగారి చేతిలో పెట్టారు. వైసీపీ ఫేక్ ప్రాపగాండాను గట్టిగా తిప్పికొట్టాలి. ఇప్పుడు రోజుకో కుట్రతో వస్తున్నారు. సైకో... నీది టెన్త్ క్లాస్ పేపర్ కొట్టేసిన హిస్టరీ ... నాది స్టాన్‌ఫోర్డ్ హిస్టరీ. టీచర్లను లిక్కర్ షాప్ ముందు నిలబెట్టిన హిస్టరీ నీది... టీచర్లను ట్రైనింగ్ కోసం సింగపూర్ పంపిన హిస్టరీ నాది. 5 సంవత్సరాల్లో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయని హిస్టరీ నీది ...

16,347 టీచర్ పోస్టులు ఒక్కసారిగా భర్తీ చేసిన హిస్టరీ నాది. జాబ్ క్యాలెండర్ అని సాక్షి క్యాలెండర్ చేతిలో పెట్టిన హిస్టరీ నీది ... 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన హిస్టరీ నాది" అని జగన్ ను ఉద్దేశించి లోకేశ్ ఎద్దేవా చేశారు. ఇక నుంచి మనం గేర్ మార్చాలని, మిషన్ మోడ్‌లో పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి ఎన్నికలోనూ మనమే గెలవాలి, అదే మన గోల్ అని చెప్పారు. "ప్రజల్లోకి వెళదాం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి. అహంకారం వద్దు. అహంకారం చూపిన వారికి 151 కాస్తా 11 అవడం చూశాం. ప్రజలకు సేవ చేయడం మన ధ్యేయం. మనం అనుకున్నది సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు ముఖ్యం. ఒకే ప్రభుత్వం ఉండటం వల్లే గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ మన బలం. మనకు నమో ఉన్నారు. నమో అంటే నాయుడు-మోదీ. వీరిద్దరితో కలిసి పవనన్న కాంబోతో పోలవరం, విశాఖ రైల్వే జోన్, విశాఖ ఉక్కు, అమరావతి, కర్నూల్ హైకోర్టు బెంచ్ సాధించాం" అని లోకేష్ పేర్కొన్నారు.

## పోస్టల్ విధానం రద్దు.. ఇకపై పెన్షన్లు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ

మొదటి పేజీ తరువాయి

గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాల చెల్లింపులో జాప్యం జరగకుండా, ప్రభుత్వం నుంచి ప్రతినెలా రూ.50 కోట్లను ప్రత్యేకంగా విడుదల చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కేవలం పంచాయతీ సిబ్బందికే కాకుండా, ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులందరికీ నెల మొదటి రోజే జీతాలు అందేలా చూడాలని తేల్చిచెప్పారు. సిబ్బంది జీతాల చెల్లింపులో ఒక్కరోజు ఆలస్యమైనా సహించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల ఆర్థిక స్వయంప్రతిపత్తిని బలోపేతం చేసే దిశగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ట్రెజరీ ఖాతాలో జమ చేయాలన్న నిబంధనను రద్దు చేయాలని ఆదేశించారు. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 70(3)కి సవరణలు చేసి, పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీకి బదులుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పంచాయతీల ఆర్థిక స్వేచ్ఛను పునరుద్ధరించడానికి దోహదపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పెన్షన్ల పంపిణీ విధానంలోనూ మార్పులు చేయాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న పెన్షన్లను ఇకపై నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని చెప్పారు. ఈ విధానం ద్వారా పారదర్శకత పెరుగుతుందని, అనర్హులను ఏరివేయడం సులభమవుతుందని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డు, ఆధార్, సామాజిక-ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ) డేటాను ఉపయోగించి పెన్షన్ల క్రమబద్ధీకరణ చేపట్టాలన్నారు. అర్హులైన వారికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో హైడ్రా భారీ ఆపరేషన్.. ఒక్కరోజులోనే రూ.4,117 కోట్ల విలువైన భూములకు విముక్తి

హైదరాబాద్ : హైదరాబాద్ మహానగరంలో అత్యంత ఖరీదైన ఐటీ కారిడార్, కోకాపేట పరిసరాల్లో ప్రభుత్వ భూములు, చెరువులను కబ్జా చేస్తున్న రియల్ ఎస్టేట్ మాఫియాపై 'హైడ్రా' ఉక్కుపాదం మోపింది. మార్కెట్‌లో ఎకరం రూ.150 కోట్లకు పైగా పలికే ఈ ప్రాంతాల్లో బడా రియల్టర్లు పక్కా ప్రణాళికతో సాగిస్తున్న భూదందాకు అడ్డుకట్ట వేసింది. నిన్న నగరం నలువైపులా ఏకకాలంలో భారీ ఆపరేషన్ నిర్వహించి, సుమారు రూ.4,117 కోట్ల విలువైన ప్రభుత్వ, చెరువు శిఖం భూములను స్వాధీనం చేసుకుంది. ఆక్రమణలను తొలగించి, ఆ భూముల చుట్టూ రక్షణ కంచెలను ఏర్పాటు చేసింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా కోకాపేటలో ప్రముఖ స్థిరాస్తి సంస్థలు సాగిస్తున్న అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కొత్తచెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలోని 1.09 ఎకరాల భూమిని ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఆక్రమించుకుంది. 'గోల్డ్‌ఫిష్ కాలనీ' పేరుతో అక్కడ విల్లాలను నిర్మించడమే కాకుండా మిగిలిన చెరువు భాగాన్ని మట్టితో పూడ్చివేసి నివాసితుల కోసం లగ్జరీ గార్డెన్లు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు నిర్మించింది. స్థానికులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదుల ఆధారంగా దర్యాప్తు చేపట్టిన హైడ్రా అధికారులు, అది చెరువు భూమి అని నిర్ధారించుకుని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. ఇదే ప్రాంతంలోని పెద్దచెరువు పరిధిలో బహుళ అంతస్తుల భవనాల కోసం ఆక్రమించిన సుమారు 22 ఎకరాల స్థలాన్ని కూడా అధికారులు కాపాడారు. ఒక్క కోకాపేటలోనే స్వాధీనం చేసుకున్న భూముల విలువ రూ.3,000 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మరోవైపు శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లోని ఈదులకుంట చెరువును ఏకంగా మ్యాప్ నుంచే తొలగించేందుకు జరిగిన భారీ కుట్రను హైడ్రా భగ్నం చేసింది. తమ్మిడికుంట చెరువు నిండినప్పుడు వచ్చే వరద నీటి కాలువను కబ్జాదారులు దారి మళ్లించి, చెరువు ఎండిపోయేలా చేశారు. ఆ తర్వాత ఆ స్థలంలో భారీ ఆకాశహర్మ్యాలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు కూడా విచారణలో ఉంది. హైడ్రా అధికారులు శాటిలైట్ చిత్రాలు, పాత ఎఫ్‌టీఎల్ రికార్డుల ఆధారంగా 6.50 ఎకరాల చెరువు స్థలాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ రూ.600 కోట్లు. దీనికి ఆనుకుని ఉన్న రూ.500 కోట్ల విలువైన 5.16 ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా అధికారులు కాపాడారు. భరత్‌నగర్-హఫీజ్‌పేట్ మార్గంలోనూ మరో కబ్జా వెలుగు చూసింది. రోడ్డు విస్తరణ కోసం జీహెచ్ఎంసీ భూసేకరణ చేసి, పరిహారం చెల్లించినప్పటికీ.. ఓ భూయజమాని 1700 గజాల స్థలాన్ని అప్పగించకుండా దానిపై కార్యాలయం, గోశాల నిర్మించాడు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో ఫిర్యాదులు అందాయి. స్పందించిన హైడ్రా అధికారులు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేసి రూ.17 కోట్ల విలువైన స్థలాన్ని రోడ్డు విస్తరణకు అప్పగించారు. ఈ మెగా ఆపరేషన్‌తో భూకబ్జాదారులకు ప్రభుత్వం స్పష్టమైన హెచ్చరికలు పంపినట్లయింది.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ప్రధాని మోదీ కీలక సూచనలు

తీవ్రమైన వేడి పరిస్థితుల్లో పలు జాగ్రత్తలు సూచించారు. నిత్యం తగినంత నీరు తాగాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదిక ద్వారా ఆయన ప్రజలకు జాగ్రత్తలు చెప్పారు. వీలైనంత వరకు మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లవద్దని సూచించారు. అతి తీవ్రమైన వేడి నుంచి ప్రజలు తమను తాము కాపాడుకోవాలని అన్నారు. వృద్ధులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇతరులకు సహాయం చేయాలని, ఇళ్లు, దుకాణాల వద్ద ఆరుబయట పక్షులు, జంతువుల కోసం నీటిని ఉంచాలని కోరారు. ఎండ కారణంగా ఎవరికైనా ఏమైనా అయితే ఏం జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. తల తిరగడం, వికారం, అలసట వంటి వడదెబ్బ లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. చుట్టూ ఉన్నవారిలో ఎవరైనా అకస్మాత్తుగా స్పృహ కోల్పోయినట్లు అనిపించినా, నీరసించినా వెంటనే వారిని నీడ ఉన్న ప్రదేశానికి తీసుకువెళ్లాలని అన్నారు. ఇలాంటి సమయాల్లో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడుతామని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం పిల్లలు, వృద్ధులు, రైతులు, కార్మికులపై ఎక్కువగా ఉంటోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఉత్తరాఖండ్, హర్యానా, రాజస్థాన్, బీహార్, ఒడిశా, తెలంగాణ, కోస్తా, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. మే 29 నుంచి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే కురిసే అవకాశం ఉందని తెలిపింది.

## 8వ పే కమిషన్: వేతన సవరణలో సరికొత్త ఫార్ములా..

### ఉద్యోగుల జీతాలు 400 శాతం పెంచే ప్రతిపాదన

మొదటి పేజీ తరువాయి

ఏకంగా 400 శాతానికి పైగా పెంచే ఒక ప్రతిపాదన అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

రైల్వే సంఘం సంచలన ప్రతిపాదన

8వ పే కమిషన్‌తో జరుగుతున్న సంప్రదింపుల ప్రక్రియలో, ఇండియన్ రైల్వే టెక్నికల్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ (×ూూా) ఈ సంచలన ప్రతిపాదనను ముందుకు తెచ్చింది. గత పే కమిషన్‌ల మాదిరిగా అందరికీ ఒకే ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కాకుండా, ఉద్యోగుల పే లెవెల్స్ ఆధారంగా ఐదు వేర్వేరు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్లను అమలు చేయాలని కోరింది. ఇది గత సంప్రదాయాలకు పూర్తి భిన్నమైనది.

**ఐఆర్‌టీఎస్ఏ ప్రతిపాదన ప్రకారం:**

**లెవెల్ 1 నుంచి 5 వరకు: 2.92 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్**

**లెవెల్ 6 నుంచి 8 వరకు: 3.50 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్**

**లెవెల్ 9 నుంచి 12 వరకు: 3.80 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్**

**లెవెల్ 13 నుంచి 16 వరకు: 4.09 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్**

**లెవెల్ 17 నుంచి 18 వరకు: 4.38 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్**

ఈ ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదిస్తే, జీతాల్లో భారీ పెరుగుదల ఉంటుంది. ఉదాహరణకు లెవెల్ 17-18లో రూ.2.5 లక్షల బేసిక్ పే ఉన్న ఉద్యోగి జీతం, 4.38 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌తో దాదాపు రూ.10.95 లక్షలకు చేరుతుంది. అలాగే, మధ్యస్థాయి ఉద్యోగి రూ.45,000 బేసిక్ పే, 3.50 ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌తో రూ.1.57 లక్షలకు పెరుగుతుంది. ప్రస్తుత వేతన విధానంలో జూనియర్, సీనియర్ ఉద్యోగుల మధ్య జీతాల వ్యత్యాసం తగ్గిపోయిందని, ముఖ్యంగా భద్రతాపరమైన విధుల్లో ఉన్న సాంకేతిక సిబ్బందికి అన్యాయం జరుగుతోందని ఐఆర్‌టీఎస్ఏ వాదిస్తోంది.

ఏమిటీ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్?

పే కమిషన్ సిఫార్సులలో అత్యంత కీలకమైనది ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్. ఇది కేవలం జీతాలను సవరించడానికి ఉపయోగించే ఒక గుణకం (ఎబశ్రీఅజూశ్రీఅవతీ). ప్రస్తుత బేసిక్ పేను ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌తో గుణిస్తే కొత్త బేసిక్ పే వస్తుంది. 7వ పే కమిషన్‌లో ఈ ఫ్యాక్టర్‌ను 2.57గా నిర్ణయించారు. అయితే, ఈసారి ఉద్యోగ సంఘాలు చాలా ఎక్కువ డిమాండ్ చేస్తున్నాయి.

ప్రభుత్వం ముందున్న ఆర్థిక సవాళ్లు

ఉద్యోగ సంఘాల డిమాండ్లు భారీగా ఉన్నప్పటికీ వాటిని అమలు చేయడం ప్రభుత్వానికి పెను సవాలుగా మారింది. అధిక ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ కేవలం జీతాలనే కాకుండా పెన్షన్లు, ఇతర అలవెన్సులు, బకాయిలు, దీర్ఘకాలిక పదవీ విరమణ బాధ్యతలను కూడా పెంచుతుంది. కేంద్రం జీతాలు పెంచితే, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అదే బాటలో పయనిస్తాయి. ఇది దేశవ్యాప్తంగా ఆర్థిక భారాన్ని మరింత పెంచుతుంది. ద్రవ్యోల్బణం, పెరిగిపోతున్న పెన్షన్ల భారం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మధ్యే మార్గాన్ని ఎంచుకోవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

ఇతర కీలక డిమాండ్లు

జీతాల పెంపుతో పాటు, 'ఫ్యామిలీ యూనిట్' ఫార్ములాను 3 నుంచి 5కి పెంచాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఆధునిక కుటుంబాల్లో పిల్లలు, వృద్ధ తల్లిదండ్రుల బాధ్యతలతో పాటు విద్య, వైద్య, గృహ ఖర్చులు పెరిగాయని వారు వాదిస్తున్నారు. మరోవైపు, పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ డిమాండ్ కూడా బలంగా వినిపిస్తోంది. అయితే, ఎన్‌పీఎస్ ను పూర్తిగా రద్దు చేయడం ఆచరణ సాధ్యం కాకపోవచ్చని కొందరు అంగీకరిస్తూ, కనీస హామీ పెన్షన్ వంటి ఓపీఎస్ తరహా రక్షణలు కల్పించాలని కోరుతున్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని 8వ పే కమిషన్, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఉద్యోగ, పెన్షనర్ సంఘాలతో విస్తృత సంప్రదింపులు జరుపుతోంది. జూలై 6, 7 తేదీల్లో భువనేశ్వర్‌లో, ఆ తర్వాత లక్నో, హైదరాబాద్, శ్రీనగర్ వంటి నగరాల్లో సమావేశాలు జరపనుంది. ఈ కమిషన్ సిఫార్సులు దాదాపు 1.1 కోట్ల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగుల భారీ అంచనాలు, ప్రభుత్వ ఆర్థిక వాస్తవాల మధ్య కమిషన్ ఎలాంటి సమతుల్యత సాధిస్తుందో వేచి చూడాలి.

## ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు: మహానాడులో నారా లోకేశ్

అమరావతి: మహానాడు ప్రారంభం సందర్భంగా టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేష్ ప్రత్యర్థి పార్టీపై విమర్శనాస్త్రాలు సంధించారు. హైబ్రిడ్ విధానంలో మహానాడు జరుగుతున్నప్పటికీ టీమ్ -11 కి బ్యాటింగ్ తప్పదని వార్నింగ్ ఇచ్చారు. "ఆఫ్‌లైన్ అయినా, ఆన్‌లైన్ అయినా, హైబ్రిడ్ అయినా మహానాడు మాస్ జాతర సూపర్ హిట్. పసుపు పండుగ మహానాడు. ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి నేను తెలుగు వాడిని, నాది తెలుగుదేశం పార్టీ అని చెప్పుకునే వేదిక మహానాడు. నేషన్ ఫస్ట్ అనేది తెలుగుదేశం పార్టీ విధానం. మన దేశం - మన బాధ్యత. ప్రధాని మోదీ సూచించిన మార్గాన్ని మనం ఫాలో అవుతున్నాం. నెల్లూరులో భారీగా మహానాడు నిర్వహించాలనుకున్నాం. ప్రత్యేక పరిస్థితుల్లో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహిస్తున్నాం. మనం హైబ్రిడ్ మోడల్ అనగానే టీమ్ 11 సంబరాలు చేసుకున్నారంట. ఆఫ్‌లైన్ అయినా, హైబ్రిడ్ మోడల్ అయినా టీమ్ 11 కి బ్యాటింగ్ తప్పదు" అని స్పష్టం చేశారు.

లెజెండ్... అన్న ఎన్టీఆర్!

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ శ్రీ నందమూరి తారక రామారావు గారు దేశానికి లెజెండ్. తెలుగువారి ఆత్మ గౌరవం, తెలుగు వారి పౌరుషం ఎన్టీఆర్. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయన ట్రెండ్ ఫాలో అవ్వలేదు.. ట్రెండ్ సెట్ చేశారు. ఆయన రికార్డులు బద్దలు కొట్టడం ఎవరివల్లా సాధ్యం కాదు. దేశానికి సంక్షేమం, అభివృద్ధి పరిచయం చేసింది ఎన్టీఆర్. 2 రూపాయలకు కిలో బియ్యం, పెన్షన్, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మధ్యాహ్న భోజన పథకం, పటేల్-పట్వారీ విధానం రద్దు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు వంటివి ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. స్త్రీశక్తిని మొదట గుర్తించింది, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది, మహిళల కోసం ప్రత్యేకంగా పద్మావతి యూనివర్సిటీ పెట్టింది, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చింది అన్న ఎన్టీఆర్... అని లోకేశ్ ప్రశంసించారు.

## వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు
# సీఎం సహాయనిది ఎంతో ఆసరా

**ఆరుట్ల గ్రామంలో గోగిరెడ్డి ప్రేమల తకు సీఎం సహాయ నిధి 75వేలఎల్ ఓ సి పత్రం అందజేత –కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ కార్యదర్శి చిందం శ్రీశైలం–ఇందిరమ్మ కమిటీసభ్యుడు.బుట్టి కృష్ణ ముదిరాజ్**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి మే 27:మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మంగళవారం అనారోగ్యంతో ప్రవేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్న గోగిరెడ్డి ప్రేమలత వైద్యం ఖర్చుల కోసం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి సహకా రంతో గోగి రెడ్డి ప్రేమలతకు సీఎం సహాయనిధి 75వేల రూపాయలు మంజూరు చేయించిన ఆరు ట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముది రాజ్ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి గోగిరెడ్డి ప్రేమలతకు 75వేల రూపాయల ఎల్ఓసి పత్రాన్ని అందజేశారు సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహగౌడ్ మాట్లాడుతూ వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఆసరా అని అన్నారు అర్హులైన ప్రతి పేద కుటుంబాలు సీఎం సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల కు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు ఈకార్య క్రమంలో గ్రామ పంచాయతీ వార్డు స భ్యుడు మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ ముదిరాజ్ కంబాలపల్లి బుగ్గరాములు మారలక్ష్మణ్ కోరే బాబుఆరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగల పరమేష్ నా యకులు,వైయస్సార్ మాధగోని జంగయ్య గౌడ్ ,మర సురేష్ దాసరమోని అశోక్ ముదిరాజ్ ఆమంచ జగన్ దస రామోని రైనా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో మోడీ రైతు వ్యతిరేక విధానాలపై పత్రాలు దగ్ధం



ఖమ్మం, నేటి శుభోదయ ::: బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ రైతాంగ విధానాలను వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పంటల మద్దతు ధర స్వల్ప పెంపుదల కి నిరసన గా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కేఎం) జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధవారం ఖమ్మం సరిత క్లీనింగ్ సెంటర్ వద్ద ఎస్ కే యం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పత్రాలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల్ని ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని వారు ఆరోపించారు. సోమనాథన్ కమిషన్ అమలు చేస్తేనే దేశంలో వ్యవసాయ రంగం బలోపేతం కాగలదు అని వారు పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు పాశం అప్పారావు, గిరి ఎర్ర శ్రీనివాసరావు ఎస్ కే మీరా సాహెబ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




ఖమ్మం , నేటి శుభోదయ ::: సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం సత్తుపల్లిలోని సాయి స్ఫూర్తి కాలేజ్ ఎన్ సిసి విద్యార్థులకు సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఐపిఎల్ టికెట్ బుకింగ్ ఫ్రాడ్ , కొరియర్ స్కామ్ , ఆన్లైన్ బుక్కింగ్ ఫ్రాడ్ , డెలివేరి ఫ్రాడ్, ఇన్సూరెన్స్ ఆఫర్ ఫ్రాడ్ , లోన్ యాప్ అర్రాస్మెంట్, బ్లాక్ మెయిల్ , డిజిటల్ అరెస్టు ,ఇన్వెస్టెమెంట్ ఫ్రాడ్ ,బ్యాంక్ కేవైసి అప్డేట్ ఫ్రాడ్, ఆన్లైన్ సేఫ్టీ టిప్స్ , ఏపికే ఫైల్ ఫ్రాడ్, బెట్టింగ్ యాప్ ల గురుంచి తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 కి కాల్ చేసి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో కేసు నమోదు చేయాలి అని తెలిపారు. వాట్సాప్, టేలిగ్రామ్ యాప్ లలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదు అని, ఓటపి లు, బ్యాంక్ వివరాలు షేర్ చేయకూడదు అని తెలిపారు.ఈ కార్యక్రమములో , ఎన్ సిసి 11(టి) బెటాలియన్ కల్నల్ శ్రీ సంజయ్ కుమార్ భద్ర, ఎల్ టి కల్నల్ విజయ్ కుమార్ , పంకజ్ ధోరన్ , కాలేజీ ప్రిన్సిపల్ శేష సాయి శ్రీ సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్ సిబ్బంది ఎస్. ఐ. విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, కానిస్టేబుల్ కృష్ణ ప్రసాద్ మహిళా కానిస్టేబుల్ వి. విజయ లక్ష్మి, 500 మంది ఎన్‌సిసి విద్యార్థులు హాజరు అయ్యారు.



## జూన్ 3వ తేదీన వ్యవసాయ
## మార్కెట్ శంకుస్థాపనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక

**–జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశాలు.**



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి మే 27:కోహెడలో జరిగే గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కార్యక్రమమునకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీలతో కలిసి కోహెడలో జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమమునకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిబట్ల సర్కిల్ తొర్రూర్ డివిజన్ పరిధి కోహెడ రెవిన్యూ సర్వే నంబర్ 167/1లో కోహెడ వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు జూన్ నెల 3న ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 239 ఎకరాలు కేటాయించిన నేపథ్యంలో 167/1లో సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించి అర్హులైన రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు.శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ 239 ఎకరాలలో అంతర్జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయమును నిర్మించడం జరుగుతుందని , తెలంగాణకు మణిహారంలగా కోహెడ మార్కెట్ ఉంటుందని తెలిపారు. జూన్ 3న శంకుస్థాపన కార్యక్రమమును ముఖ్యమంత్రి చేతులమీదుగా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అందరికీ నాయ్యం చేయడం జరుగుతుందని అన్నారు.మల్కాజిగిరి పోలీసు కమిషనర్ సుమతీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమమునకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ నుండి పూర్తి సహకారం అందించి విజయవంతం అయ్యేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్స్ బదిలీలకు మినహాయింపు
## ఇవ్వాలనీ జిల్లా అదనపు కలెక్టర్ కలసి వినతి పత్రం అందజేత

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్.**



ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ)ప్రతినిధి మే 27:మంగళవారం ఉద్యోగ బదిలీలలో ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్స్ కి మినహాయింపు ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కిరణ్మయికి, జిల్లా పంచాయతీ అధికారికి సురేష్ మోహన్ , జిల్లా వైద్యా అధికారి స్వర్ణ కుమారి లకు వినతి పత్రం అందజేసిన టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్ బృందం. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ ప్రభుత్వ జీఓ ప్రకారం ఉద్యోగ సంఘాలలో పనిచేసే ఆఫీస్ బేరర్ కి మినహాయింపు వర్తింపచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ జీవో సంఘం జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ మాధవ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ వాణి మహిళా విభాగం,గాయత్రి జాయింట్ సెక్రెటరీ మహిళా విభాగం సభ్యులు ఏ.మహేందర్, గౌస్, భిక్షపతి, శివకుమార్, శ్రీకాంత్, మల్లేశ్, బాషయ్య, వెంకటేష్, వెంకట్ రెడ్డి, మహేష్ గౌడ్, శంకర్, రాజు గౌడ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించిన పోలీసులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,(నేటి శుభోదయ), భద్రాచలం పట్టణంలో విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా పట్టణ పోలీసులు విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రధాన కూడళ్లలో వాహనాలను తనిఖీ చేశారు. అనుమానాస్పద వాహనాలు, పత్రాలు లేని వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ మరియు ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు. పట్టణ పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

## దక్షిణ అయోధ్యలో ధ్వంసమైన జాతీయ రహదారులు

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి.**

**ధ్వంసం అయిన జాతీయ రహదారిపై సిపిఐఎం ఆధ్వర్యంలో నిరసన.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,(నేటి శుభోదయ), దక్షిణయోధ్యగా విరజిల్లుతున్న భద్రాచలం పట్టణంలో జాతీయ రహదారులు దారుణంగా ధ్వంసం అయిపోతున్నాయని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో పవిత్ర పుణ్యక్షేత్రం ప్రమాదాలకు నిలయంగా మారిందని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల మరమ్మతులకు గురైన ప్రమాదాలకు కారణమవుతున్న చర్ల రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ చర్ల వెంకటాపురం మండలాల నుండి వచ్చే ఇసుక లారీలతో భద్రాచలం నుండి వెంకటాపురం వరకు జాతీయ రహదారి పూర్తిగా ధ్వంసం అయిపోతుందని అన్నారు. ప్రధానంగా భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి నన్నపనేని మోహన్ హైస్కూల్ వరకు తారుతో పోసిన జాతీయ రహదారి విధ్వంసం గా మారిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రామయ్య దర్శనానికి వచ్చే యాత్రికులు పర్ణశాలకు వెళ్లాలంటే చుక్కలు కనబడుతున్నాయని ఒక్కసారి ఈ రహదారిపై ప్రయాణించిన యాత్రికులు మరోసారి భద్రాచలం పేరు ఎత్తితేనే భయపడిపోయే పరిస్థితులు వచ్చాయని అన్నారు. జాతీయ రహదారుల మరమ్మతులు చేపట్టాలని సిపిఐఎం ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా దశల వారి ఉద్యమాలను చేస్తున్న పాలకులు స్పందించడం లేదని అన్నారు. సిపిఎం జిల్లా రాష్ట్ర స్థాయి నాయకత్వం పలుమార్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తోపాటు జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు వినతి పత్రాలు అందించారని నర్సారెడ్డి సందర్భంగా గుర్తు చేశారు. రోడ్డు భవనాల శాఖ మంత్రి తోపాటు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన హామీ ప్రకటనలకే పరిమితమైందని ఇప్పటివరకు రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం చొరవ చూపలేదని నర్సారెడ్డి ఆరోపించారు. ఇటీవల జరిగిన అత్యధిక రోడ్డు ప్రమాదాలు ఈ రహదారిపైనే జరిగిన పాలకులు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రజా పాలన ప్రగతి పాలన పేరుతో సొంత ప్రచారాలు చేసుకుంటున్న ప్రభుత్వం దక్షిణాయోధ్య రహదారులపై శ్రద్ధ చూపాలని నరసారెడ్డి హితవు పలికారు. యుద్ధ ప్రాతిపదికన భద్రాచలం పట్టణంలోని జాతీయ రహదారి మరమ్మతులు పనులు చేపట్టకపోతే సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కమిటీ సభ్యులు నకిరేకంటి నాగరాజు ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ పార్టీ నాయకులు అంజి భూషణం శ్రీను రమేషు తదితరులు పాల్గొన్నారుద

## పదవి బాధ్యతల స్వీకార
## మహోత్సవంలో పాల్గొన్న దేప భాస్కర్ రెడ్డి

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ**

**సీనియర్ నాయకులు టిపిసిసి ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి**




( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మసబ్ ట్యాంక్ లోని బీసీ సంక్షేమ సంఘం భవన్ లో రజక (వాషర్ మెన్) కో –ఆపరేటివ్ కార్పోరేషన్ లిమిటెడ్ ఛైర్మెన్, వైస్ ఛైర్మన్ లుగా పదవి బాధ్యతల స్వీకరించిన అజయ్ కుమార్ బంగారు బాబు కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సత్కరించిన టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి బిఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు పందుల వెంకట్ గౌడ్, పెద్దవూర సైదులు, పగడాల ఏల్లన్న, దాంతోజు నరసింహా చారి, మద్దూరి యాదయ్య, నాగిళ్ళ ఆనంద్‌బి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు ఖమ్మం నగరం గాంధీ చౌక్ లో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ

**– మహిళలకు ప్రజా ప్రభుత్వ కానుక**




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని ప్రతి మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోందని పలువురు ప్రముఖులు కొనియాడారు . రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనల మేరకు ఖమ్మం నగరంలో ఇందిరమ్మ చీరల పంపిణీ, సభ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది . ఖమ్మం లోని గాంధీచౌక్ పరిధిలో గల ఉమెన్స్ కాలేజీ ప్రాంగణంలో బుధవారం ఈ చీరల పంపిణీ, బహిరంగ సభ నిర్వహించారు . ఈ సభ కార్యక్రమానికి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ–బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఖమ్మం త్రీ టౌన్ ఏరియా కోర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అధ్యక్షత వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి ఖాదర్ బాబా , ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , ఖమ్మం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు అర్హులైన మహిళలకు ప్రజా ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలను కానుకగా అందజేశారు . మహిళల ఆర్థిక , సామాజిక శ్రేయస్సు కోసం సీఎం రేవంత్




రెడ్డి ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకం ద్వారా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం లోని ప్రతి నిరుపేద మహిళకు ఈ కానుక అందుతోందన్నారు. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ మహిళల పక్షానే ఉంటుందని తెలిపారు . ?ఈ పంపిణీ కార్యక్రమానికి మహిళలు , సామాన్య ప్రజలు , కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు భారీ సంఖ్యలో సకాలంలో విచ్చేసి విజయవంతం చేశారు . చీరలు అందుకున్న మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోసూరి ప్రసాద్ , పాలకుర్తి నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శిలు గెల్లా కృష్ణవేణి , ఏలూరు శ్రీనివాసరావు , బాలిని శ్రీనివాసరావు , కల్వల శ్రీనివాసరావు , కోనేటి నారాయణ , సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ , ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్ జాకీర్ , తోల్ల కుటుంబరావు , నగర కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ , డివిజన్ అధ్యక్షులు గూడెపు నాగరాజు , ఎస్కే రజ్జి , నాళం సతీష్ , నల్లపు శ్రీనివాస్ , సాదే శంకర్ , ధనాల వెంకటరమణ , వెన్న శ్రీధర్ బాబు పండు , దేశబోయిన శ్రీశైలం , జహీర్ , పిల్లుట్ల వెంకన్న , మామిడాల శ్రీనివాస్ , అఖిల్ , శ్రీదేవి , సుమ , సరిత , మహేష్ రెడ్డి , తుపాకుల నాగేశ్వరరావు , దాసు , ఆర్పీలు భారతి , ఝాన్సీ , కనక మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

## తల్లిదండ్రుల కష్టానికి మీ మార్కులే ప్రతిఫలం.

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,(నేటి శుభోదయ), తల్లి నవమాసాలు మోసి మీకు జన్మనిచ్చిన, మీ భవిష్యత్తును బాగు చేయడానికి మీ తండ్రి ఎంత కష్టపడ్డాడో దానికి ప్రతిఫలం 10వ తరగతిలో మీరు సాధించిన మార్కులు వారు పడ్డ కష్టానికి మంచి గుర్తింపు తెచ్చాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు మరియు గురుకులం కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు చదివి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థిని విద్యార్థులకు సన్మానంతో పాటు ప్రశంసా పత్రాలు పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మీకు జన్మనిచ్చింది తల్లిదండ్రుల అయిన తల్లిదండ్రుల తర్వాత గురువులు కూడా తల్లిదండ్రుల పాత్ర పోషించి మీ మంచి చెడ్డలు చూసుకుంటూ 10 సంవత్సరాలు విద్యాబుద్ధులు నేర్పించి మీ యొక్క భవిష్యత్తును బంగారు బాటలో తేవడానికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చదివిన విద్యార్థినీ విద్యార్థులు సాధించిన మార్కులు తెలంగాణ రాష్ట్రంలోనే మన జిల్లాకు మంచి పేరు వచ్చిందని, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించినంత మాత్రాన ఇంతటితో మీ జైత్రయాత్ర ఆపకూడదని, రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ లో వచ్చిన మార్కులతో ఎంసెట్, నీట్, జేఈఈ మరియు ఇతర గ్రూప్స్ రాయడానికి ఎంతో ఉపకరిస్తాయని ఆ దిశగా ఈ రెండు సంవత్సరాలు కష్టపడి చదవాలని పిల్లలకు సూచించారు. ఎంపీసీ, బైపిసి చదివిన పిల్లలు బీటెక్, ఎంబీబీఎస్ కోర్సులు చేయడానికి ఉపకరిస్తాయని, సిఇసి, హెచ్ఈసి చదివిన పిల్లలు గ్రూప్స్ కాంపిటేటివ్ ప్రిపేర్ అయ్యే వారికి సివిల్స్ ఎంట్రెన్స్ రాసేవారికి దాదాపు 50 శాతం ప్రశ్నలు ఈ కోర్సులు చదివిన వారికి తప్పకుండా వస్తాయని ఆ దిశగా మీరు అనుకున్న సబ్జెక్టు తీసుకొని బాగా చదివి వృద్ధిలోకి రావాలని అన్నారు. ఇంటర్మీడియట్ చదువుకుంటూనే మీ యొక్క కెరీర్ పై దృష్టి సారించి మంచి మార్కులు తెచ్చుకొని మీ తల్లిదండ్రులకు మరియు మీ గ్రామానికి మీకు చదువు నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆయన అన్నారు.అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పదవ తరగతి పరీక్షలలో 550 పైన మార్కులు సాధించిన 19 మంది బాల బాలికలకు, ఖమ్మం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల నుండి ఇద్దరు అలాగే 550 పైన మార్కులు సాధించిన నలుగురు బాలురు, ఐదుగురు బాలికలకు, గురుకులం పాఠశాలలో ఎనిమిది మంది బాలురు, ఇద్దరు బాలికలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఐదుగురు బాలురు, నలుగురు బాలికలు, ఇంటర్ రెండవ సంవత్సరంలో నలుగురు బాలురు, ఇద్దరు బాలికలు, జేఈఈ మెయిన్స్ ఐదుగురు బాలురు, ఎఫ్ సెట్ అగ్రికల్చర్ ఇద్దరు బాలురు, ముగ్గురు బాలికలు, ఎఫ్ సెట్ ఇంజనీరింగ్ నలుగురు బాలురు, ఒక బాలిక అత్యుత్తమ మార్కులు సాధించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు అశోక్, విజయలక్ష్మి, ఏ సి ఎం ఓ లు రమేష్, రాములు, ఏ టి డి ఓ చంద్ర మోహన్, భారతీదేవి, క్రీడల అధికారి గోపాలరావు మరియు ప్రిన్సిపాల్ లు, హెచ్ఎంలు, పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



## డి.బి.ఆర్ సర్కిల్లో ఉచిత మజ్జిక పంపిణీ



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని డి.బి.ఆర్ సర్కిల్ వద్ద అఖిలభారత అయ్యప్ప గురు స్వాముల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 28వ వార్డు సిపిఐ కార్యదర్శి లగిశెట్టి రమేష్ సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసి ఎండల తీవ్రత నుంచి ఉపశమనం కలిగించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మిడ కంటి చిన్న వెంకటరెడ్డి, యువజన సంఘం సభ్యులు పేర్ల మధు, చరణ్, రాహుల్, కీరవాణి, ఎల్లాచారి, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ 137 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్నాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## ముస్లిం సమాజానికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: బక్రీద్ పండుగ (ఈద్-ఉల్-అధా) సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం జరుపుకునే ప్రధానమైన పండుగల్లో ఒకటైన బక్రీద్ త్యాగానికి,భక్తి విశ్వాసాలకు ప్రతీక అని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త, ఇస్లాం బోధించిన మానవత్వం,ప్రేమ, శాంతి, సమానత్వం, దయ, కరుణ, క్షమా గుణాలు ఆనాడు, ఈనాడు, ఏనాటికైనా కూడా ప్రపంచ మానవాళికి ఆచరణీయం,అనుసరణీయం అని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్ని ధర్మాలను సమదృష్టితో చూస్తారని,గౌరవిస్తారన్నారు.మహమూద్ అలీకి ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు ప్రధానమైన హోంశాఖ కేటాయించి సముచిత గౌరవం ఇచ్చారన్నారు.ఆయన పదేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి పలు పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.కేసీఆర్ సుపరిపాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండి,గంగా-జమున తహజీబ్ సంస్కృతి వెల్లివిరిసిందని చెప్పారు.పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాదీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00116 రూపాయల ఉచిత సాయం అందించడం...ప్రత్యేక గురుకులాల ద్వారా నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందుబాటులోకి తేవడంతో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయన్నారు.అనాథలైన బాలబాలికల కోసం నగరం నడిబొడ్డున నాంపల్లిలో నిజాం కాలంలో కట్టిన "అనీస్- ఉల్-గుర్బా"అధునాతన భవన నిర్మాణానికి కేసీఆర్ నిధులు విడుదల చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించేందుకు ఆసక్తి చూపే యువతకు కేసీఆర్ "చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్"పేరిట 20 లక్షల రూపాయల చొప్పున సాయంతో పాటుగా విమాన ప్రయాణానికి టిక్కెట్ ఉచితంగా అందించారన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం కార్లు,వ్యాన్లు, ఆటోలు అందించడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.రంజాన్ పవిత్ర మాసంలో ప్రార్థనా స్థలాల మరమ్మతులు, ఆధునీకరణకు నిధులు విడుదల చేయడమే కాక పేద వర్గాల వారికి చీరలు, దుస్తులు బహూకరించేవారని వివరించారు.సుమారు 10,000మంది ఇమాంలు,మోజన్లకు 5,000 రూపాయల చొప్పున నెలానెల గౌరవ వేతనం ఇచ్చేవారని,ఎల్బీ స్టేడియంలో అధికారికంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు జరిగేదని చెప్పారు.పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా జరుపుకోవాల్సిందిగా కోరుతూ,అల్లాహ్ అనుగ్రహంతో అందరి జీవితాలు సుఖ సంతోషాలతో, శాంతియుతంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈద్-ఉల్-అధా పర్వదినం సందర్భంగా తెలంగాణలోని ముస్లిం సమాజానికి,దేశ,విదేశాలలో నివశిస్తున్న, స్థిరపడిన తెలంగాణ ముస్లింలకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# రూపాయి పతనంతో

# విదేశీ విద్యార్థుల బతుకు భారం కప్పాటి పాండురంగా రెడ్డి

**ఒక పూట భోజనం.. కిలోమీటర్ల నడక..**

**విదేశాలలో భారతీయ విద్యార్థుల దీనావస్థ పట్ల పాండురంగా రెడ్డి ఆవేదన.**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...?డాలర్తో పోలిస్తే భారతీయ రూపాయి విలువ నానాటికీ క్షీణించడం కేవలం చమురు దిగుమతులు, స్టాక్ మార్కెట్లు, దేశ వాణిజ్య లోటుకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, ఇదివిదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థుల జీవితాలను చీకట్లోకి నెడుతోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ గడ్డపై చదువుకుని, కుటుంబాలకు అండగా నిలవాలని ఎన్నో ఆశలతో వెళ్లిన సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల పరిస్థితి నేడు చదువు కంటే.. 'రోజు ఎలా గడవాలి? మనుగడ ఎలా సాగించాలి?' అనే దైన్య స్థితికి చేరుకోవడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, రూపాయి బలహీనపడటంతో విదేశాల్లో జీవన వ్యయం (కాస్ట్ అఫ్ లివింగ్ ) భరించలేనంతగా పెరిగిపోయిందన్నారు. భారతదేశం నుండి తల్లిదండ్రులు పంపే డబ్బు అక్కడి కనీస అవసరాలకు కూడా ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత సంపన్న కుటుంబాల పిల్లలు మినహా, మిగిలిన సాధారణ విద్యార్థులంతా రోజువారీ బడ్జెట్ కోసం తీవ్రంగా పోరాడాల్సి వస్తోందని ఆయన వివరించారు.విద్యార్థుల దీన స్థితిని వివరిస్తూ ఆయన కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు:ఒక పూట భోజనంతోనే సరి: ఖర్చులు తగ్గించుకోవడానికి విద్యార్థులు రోజుకు ఒక పూట మాత్రమే తింటూ, కొన్నిసార్లు అసలు భోజనాన్ని కూడా మానేస్తూ లంకణాలు ఉంటున్నారు. ?బస్సు, సబ్వే ఛార్జీలు కూడా భరించలేని స్థితిలో, నిత్యం కిలోమీటర్ల కొద్దీ కాలినడకన ప్రయాణిస్తూ విద్యార్థులు శారీరకంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. కేవలం మనుగడ కోసం అధికారిక పార్ట్-టైమ్ షిఫ్టలతో పాటు డిపార్ట్మెంటల్ స్టోర్లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్లు తుడవడం వంటి ఎంతో కష్టతరమైన పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఆకలితో అలమటిస్తూ, కేవలం బతుకుదెరువు కోసమే నిరంతరం పోరాడుతున్న విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడం సాధ్యం కాదన్నారు. ఈ మానసిక, శారీరక ఒత్తిడి వారి ఆరోగ్యాన్ని క్షీణింపజేయడమే కాకుండా.. వారి విద్యా నైపుణ్యాలను, గ్రేడ్లను కూడా దారుణంగా దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ గర్వకారణంగా ఎదగాల్సిన యువత, విదేశాల్లో కనీస అవసరాల కోసం అల్లాడిపోవడం దేశానికే నష్టమని హెచ్చరించారు.డాలర్తో రూపాయి పతనాన్ని కేవలం ఆర్థిక గణాంకాల కోణంలోనే చూడకుండా, దీని వెనుక ఉన్న మానవీయ కోణాన్ని, విద్యార్థుల దీన పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా రంగ నిపుణులు తక్షణమే స్పందించి ఈ సంక్షోభంపై దృష్టి సారించాలని, విదేశాల్లోని భారతీయ విద్యార్థులకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు లేదా ప్రత్యేక స్కాలర్షిప్ మార్గాలను పరిశీలించి ఆదుకోవాలని కప్పాటి పాండురంగా రెడ్డి ఈ ప్రకటన ద్వారా ప్రభుత్వాలను కోరారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ,పూర్వ ఛైర్మన్ టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

# మహేశ్వరంలో హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఫార్మాసిటీ వద్దు ఫ్యూచర్ సిటీ ముద్దు అని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ఆదేశానుసారం ఫ్యూచర్ సిటీ పేరు మారుస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్నాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ఫార్మాసిటీ వద్దు ఫ్యూచర్ సిటీ ముద్దు అని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కి ఆదేశానుసారం ఫ్యూచర్ సిటీ పేరు మారుస్తామని అనుచిత వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, తుప్పర కుర్దు గ్రామ సర్పంచ్ గొల్లూరి రాజు, సుభాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ బొల్లు కుమార్ యాదవ్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్,ఆలయ కమిటీ డైరెక్టర్ పేయ్యల దేవేందర్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడికుడా రాకేష్ ముదిరాజ్ ,మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్,14 వ వార్డ్ ఇన్చార్జ్ పుట్లగారి చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్,కర్రోళ్ల చందు ముదిరాజ్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, సురేష్ నాయక్ , పినమోని శ్రీకాంత్ ముదిరాజ్, మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య, వర్కల యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ సునీత ఆధ్య నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, కొమురయ్య, మంత్రి బాల్రాజ్, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, ఇంద్రకంటి నరసింహ గౌడ్, ఇంద్రకంటి వెంకటేష్ గౌడ్, మహేశ్వరం మండల మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్ సిరిగిరి పురం గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండలప్రధాన కార్యదర్శి గణేష్, గట్టుపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎర్ర యాదగిరి, మన్నాన్పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీశైలం, ఎన్ డి తండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు దశరథ్ నాయక్, సేవియా నాయక్, హరి సింగ్, గంగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రవి నాయక్, బిచ్య నాయక్, శీను నాయక్, ఉప్పుగడ్డ నాయకులు వినోద్ నాయక్, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేయాలి

**ఆర్డీవో కార్యాలయం ముందు బీజేపీ ధర్నా**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలతో ప్రజలకు ఇబ్బందులు**

**చెక్కులు ఇవ్వకుంటే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం: బీజేపీ నేతల హెచ్చరిక**



గజ్వేల్, 27 మే 2026 : నేటి శుభోదయ:గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 1100కు పైగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను వెంటనే అర్హులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం ఎదుట భారీ ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు దేవుల పల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడుతూ ప్రజలను తీవ్ర ఆందోళనలకు గురి చేస్తున్నాయని వారు ఆరోపించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఉన్న బొమ్మా-బొరుసు లాంటివని, ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశాయని మండిపడ్డారు. పేదల పట్ల గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్, జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో 1100కు పైగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు గత కొన్ని నెలలుగా ఆర్డీవో కార్యాలయంలోనే మూలుగుతున్నాయని నేతలు పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ చెక్కుల కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుండి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రిగా ఉన్న గడ్డం వివేక్ గారు పేదల పట్ల నిర్లక్ష్యం వీడి, మొద్దునిద్ర విడిచి పెండింగ్ చెక్కులను వెంటనే అర్హులకు అందేలా చూడాలన్నారు. గౌరవ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ద్వారా ఈ చెక్కులను పంపిణీ చేసే విధంగా అధికారులు తక్షణమే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులందరినీ కలుపుకొని గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా, జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి పర్యటనను అడ్డుకొని పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు కూడిక్యాల రాములు, బిజెపి కౌన్సిలర్ రొట్టెల శ్రీనివాస్, మర్కుక్, కుక్కునూరు పల్లి, వర్గల్ మండలాల బిజెపి అధ్యక్షులు సాయి రెడ్డి రామిరెడ్డి, అనుముల సంపత్ రెడ్డి, బొల్లిపల్లి తిరుపతిరెడ్డి, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు ఎల్కటి సురేష్, అలేటి సుమతి, మాజీ కౌన్సిలర్ రొట్టెల రామదాస్, గజ్వేల్ పట్టణ, గజ్వేల్, మర్కుక్ మండల ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, నరసింహ ముదిరాజ్, బార్ అరవింద్, ఇప్ప స్వామి, మహేందర్, బిజెపి నాయకులు నాగు ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, మర్కంటి ఏగొండ, మంద వెంకట్, సల్ల శ్రీనివాస్, పిట్ల శ్రీనివాస్, ఎన్నెల్లి స్వామి, పవన్ కుమార్, హరికుమార్, తలారి రాజు, దయాకర్ రెడ్డి, కుర్ర స్వామి, మంగళంపల్లి సత్యనారాయణ, మహేష్ చారి, రాజేశ్వర్ చారి, కొమ్ము చంద్రశేఖర్, మానుక ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్, గాండ్ల భాను, అఖిల్, రెడ్డమైనా శ్రీనివాస్, బోనగిరి చందు, బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీపై హరీష్ రావు చేసిన కామెంట్ వెనక్కి తీసుకోకపోతే హరీష్ రావు ఇంటిని ముట్టడిస్తాం నేనావత్ రాజు నాయక్

**ఫ్యూచర్ సిటీపై స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్పందించకపోవడం హాస్యస్పదం**

**ఖబర్దార్ హరీష్ రావు అంటూ చిత్రపటానికి నిప్పంటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వర్ మండల కేంద్రంలో.. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో... హరీష్ రావు ఫ్యూచర్ సిటీ పైన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ ప్రాంతం పైనా కనీస అవగాహన లేకుండా హరీష్ రావు మాట్లాడుతున్నారన్నారు హైదరాబాద్ ప్రాంతానికి అతి దగ్గరలో ఉన్నటువంటి ఈ యొక్క ఫ్యూచర్ సిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తు తరాలకు ఒక మంచి వాతావరణాన్ని కల్పిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు ఈ యొక్క అభివృద్ధిని చూసి ఓర్వాజాలక అవాకులు చవాకులు పలుకుతున్నారన్నారు దానికి స్థానిక ఎమ్మెల్యే స్పందించకపోవడం మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను మరియు ప్రాంత అభివృద్ధి కి ఎంతో కృషి చేస్తుంటే ఇలాంటి మాటలు మాట్లాడి అభివృద్ధికి వెన్నుపోటు పొడుస్తున్నారు నియోజకవర్గంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ కార్యకర్తలకి మహేశ్వరం నియోజకవర్గం ప్రాంతం అభివృద్ధి అవసరం లేదా ప్రపంచంలోనే ఒక మంచి ఫ్యూచర్స్ సిటీని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుంటే దీనిని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించి భవిష్యత్తులో మంచి తరాలకు మనం ఇచ్చే ఇదొక మంచి బహుమతి అని తెలియజేశారు అనంతరం మండల కేంద్రంలో.. ఖబర్దార్ హరీష్ రావు అంటూ చిత్రపటానికి.. నిప్పంటించడం జరిగింది ఏవైతే ఫ్యూచర్ సిటీపై చేసిన వాక్యాలు వెంటనే వెనకకి తీసుకోకపోతే అతి త్వరలోనే మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా హరీష్ రావు ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది మహేశ్వరం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి సందర్భంగా మహనీయుని గృహ సందర్శన



ఖమ్మం, నేటి శుభోదయ ::: సంఘ సంస్కర్త, తెలుగు జాతి గర్వకారణం, గద్య తిక్కన బిరుదాంకితులు కందుకూరి వీరేశలింగం పంతులు వర్ధంతి సందర్భంగా పలువురు విద్యావేత్తలు బుధవారం రాజమహేంద్రవరంలోని ఆ మహనీయుని గృహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వీరేశలింగం పంతులు తెలుగు సమాజంలో స్త్రీ విద్య, వితంతు వివాహాలు, బాల్య వివాహాల నిర్మూలన కోసం చేసిన కృషిని కొనియాడారు. ఆయన స్థాపించిన హితకారిణీ సమాజం, వివేకవర్ధిని పత్రిక, తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. నవ్యాంధ్రకు ఆధునిక భావాలను పరిచయం చేసిన యుగపురుషుడిగా పంతులు ని అభివర్ణించారు. పంతులు ఆశయాలను, ఆదర్శాలను నేటి యువతకు తెలియజేయడం మనందరి బాధ్యత అని, ఆయన చూపిన సంస్కరణ మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంథాలయ సంఘం

డాక్టర్ దుర్గాప్రసాద్, గ్రంథ పాలకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్ నగర్; డాక్టర్ రవికుమార్ చేగొని, ప్రభుత్వ సిటీ కళాశాల, హైదరాబాద్ డాక్టర్ పి. విజయ్ కుమార్, ఎస్.ఆర్.బి.జె.ఎన్.ఆర్ డిగ్రీ కళాశాల, ఖమ్మం డాక్టర్ యాకూబ్ మాతంగి, ప్రభుత్వ కె.ఆర్.ఆర్ డిగ్రీ కళాశాల, కోదాడ డాక్టర్ పి. నాగరాజు, కె.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మిర్యాలగూడ డాక్టర్ సిహెచ్. మల్లేశం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ మండలం బయ్యారంలో రైతుల రాస్తారోకో, రైస్ మిల్లు వైఖరిపై ఆగ్రహం



గజ్వేల్, 27 మే 2026 : నేటి శుభోదయ:ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్ల మొండి వైఖరిని నిరసిస్తూ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బయ్యారం గ్రామ శివారులో రైతులు బుధవారం రోడ్డుపై బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. స్థానిక రైస్ మిల్లు యాజమాన్యం వడ్లు తీసుకోబోమంటూ నిరాకరించడంతో ఆగ్రహించిన బయ్యారం గ్రామానికి చెందిన రైతులు రహదారిని దిగ్బంధించారు. ఈ సందర్భంగా ధర్నాలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అలవిగాని హామీలతో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు రైతులు పండించిన పంటను కొనే దిక్కు లేకుండా చేసిందని మండిపడ్డారు. ఓట్ల సమయంలో గ్రామాల్లో తిరిగే నాయకులు నేడు రైతులు రోడ్లపై ఇబ్బంది పడుతుంటే ఎక్కడికి వెళ్లారని ఘాటుగా ప్రశ్నించారు. వచ్చీ రాగానే ఆరు గ్యారంటీల అమలును పక్కన పెట్టడమే కాకుండా, రైతు పండించిన పంటను కూడా కొనలేని చేతకాని ప్రభుత్వం ఇంకా అధికారంలో ఎందుకు కొనసాగుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు ప్రభుత్వ తీరు వల్ల కాంగ్రెస్ కార్యకర్తలు సైతం కన్నీరు పెట్టుకునే దుస్థితి వచ్చిందని పేర్కొన్నారు. వెంటనే తెలంగాణ ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని, రైతులు పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేసేంత వరకు తమ ఉద్యమం ఆగేది లేదని రైతులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాస్తారోకోతో రహదారిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

## అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి ధాన్యం రక్షణ చర్యలు చేపట్టాలి


: జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,(నేటి శుభోదయ), చుంచుపల్లి మండలం పెనగడప ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో సుమారు 1200 క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయని, వాటిని సుజాతనగర్‌లోని రైస్ మిల్‌కు రెండు రోజులలోపు తరలింపు పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు ధాన్యం నిల్వల వద్ద చేరకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిస్తూ లోడింగ్, రవాణా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. రైతులకు కేంద్రాల్లో తాగునీరు, నీడ, సదుపాయాలు వంటి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు .అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంటడి సి ఓ ప్రేమ్ కుమార్, డి ఎం సతీష్, చుంచుపల్లి తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలందరినీ చల్లంగా కాపాడు తల్లీ

= సర్పంచ్ దేశపాగ నరసింహ నందుపల్లి గ్రామంలో ఘనంగా బోనాలు



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ మాట్లాడుతూ.. శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి లంద బోనాలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఎల్లమ్మ తల్లి లందను ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన నేపథ్యంలో అమ్మవారికి అభిషేకం, హారతి,కుంకుమార్చన, మంత్రపుష్ప, పుష్పాలంకరణ, పూజలు, సర్పంచ్ దేశపాగ నరసింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మక్కులు సమర్పించుకున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశపాగ నరసింహ, ఉప సర్పంచ్ షేక్ ఎజాస్, వార్డు సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఉపాధి కార్మికులను రెండుసార్లు ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలి

ఉపాధి పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలి..

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దం స్వామి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 27,(నేటి శుభోదయ), ఉపాధి హామీ కార్మికులను రెండుసార్లు ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గద్దం స్వామి డిమాండ్ చేశారు. భద్రాచలం పంచాయతీ పరిధిలో మనుబోతుల చెరువు నందు జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ఉపాధి పని చేసే కూలీలను పని ప్రారంభానికి ముందు ఒకసారి పని పూర్తయ్యాక మరోసారి ఫోటోలు తీస్తూ సమయం అంతా వృధా చేయటం జరుగుతుందని దీనివల్ల పని సరిగా చేయలేకపోతున్నామని కూలీలు సంఘం నాయకులకు తెలిపారు. ఫోటోలు పని ప్రదేశంలో కాక ఐటిడిఏ లోని ఉపాధి కార్యాలయం నందు తీయడం వల్ల పని ప్రదేశం నుండి రెండుసార్లు ఉపాధి కార్యాలయం వరకు వెళ్ళవలసి వస్తుందని చాలా ఇబ్బంది పడుతున్నామని కూలీలు సంఘం నాయకుల వద్ద వాపోయారు. ఉపాధి పని ప్రదేశంలోనే ఫోటోలు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఎండలో నీడ లేకపోవడం వల్ల మంచినీటి సౌకర్యం కల్పించకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే నీడ ఏర్పాటు చేయాలని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని స్వామి డిమాండ్ చేశారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సౌభాగ్యం సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు..

## గంగారం గ్రామంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు

= బాల్య వివాహాలు చట్టరీత్య నేరం దేవేందర్ నాయక్



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గంగారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ ఆధ్వర్యంలో.. బాల్య వివాహాల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలుడికి పెళ్లి చేయటం చట్ట విరుద్ధం అన్నారు బాల్యవివాహం జరిపించిన లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కార్యగర శిక్ష మరియు లక్ష రూపాయల వరకు చేరినామా ఉంటుందని పేర్కొన్నారు.. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే ఈ నెంబర్ లకి 1098 100 112 181 ఫోన్ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో... ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## అధికార పార్టీ పేరుతో బరితెగించిన భూ కబ్జాదారులు

- అంతా మేక వన్నె పులి స్టలే

- ఆనాడు అజయ్, నేడు మంత్రి తుమ్మల వర్గం అంటూ...

ఖమ్మం లో చిరు లీలలు అన్ని ఇన్ని కావు మరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో మరోసారి భూకబ్జా భూకంపం సంభవించింది. ఆనాడు బిఆర్ ఎస్, నేడు కాంగ్రెస్ పార్టీ అధికార పార్టీ పేరుతో భూకబ్జా దారులు ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా అక్రమించి యదేచ్చగా నిర్మాణాలు కొనసాగుస్తునారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. అధికార పార్టీ ముసుగులో భూకబ్జా చేస్తున్న కనీసం అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితి అధికారులది. అంతా మేక వన్నె పులి స్టలే అనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఆనాడు అజయ్ కుమార్, నేడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరులం అంటూ కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిర్మాణం పేరుతో ఆక్రమించి దర్జాగా అనుభవిస్తున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వస్తోంది. ఖమ్మం నగరంలో ఒక చోట కాదు పదుల సంఖ్యలో చిరు లీలలు అన్ని ఇన్ని కావు మరి అనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. దీని వెనుక పెద్ద కథే ఉంది మరి. వివరాల్లోకి వెళితే... ముఖంలో చిరునవ్వు పలకరింపులో ఆప్యాయత, అందరి వాడిలా బిల్డప్ సీన్ కట్ చేస్తే మేక వన్నె పులి స్టలో ప్రభుత్వ స్థలం కనిపిస్తే చాలు స్కెచ్ వేస్తే అంటే ఖతం కాక తప్పదు. ఒక్క ప్రభుత్వ స్థలలే కాదు అన్నింటా సిద్ధహస్తుడే. చిరు లీలలు అన్నీ ఇన్ని కావు, వార్డులో జరిగే ప్రతి పంచాయతీ అది భార్యాభర్తల మొదలు, అన్నదమ్ములు, తండ్రి కొడుకులు ఇలా ప్రతి దాంట్లో వేలు పెట్టి వాసన చూసి జేబు నింపుకోవడం పరిపాటిగా మార్చుకున్నాడు. అసలు కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ అధికారులతో మనోడి లైజనింగ్ మామూలుగా ఉండదు. కాసుల కోసం కండువాలు మార్చే ఊసరవెల్లి ఇతగాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో తోటి కార్పొరేటర్లు ఇతగాడి అక్రమ క్రమబద్ధీకరణ పై విచారణ జరిపించాలని సాక్షాత్తు కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం విశేషం. పదవీకాలం దగ్గర పడుతున్న క్రమంలో చిన్నగా పెద్దాయన పంచన చేరి ఫిర్యాదు పై విచారణ లేకుండా చేయించుకున్నాడు. ముఖ్యమంత్రి మా ఇంట్లో భోంచేశాడు నాకు డైరెక్ట్ అంటూ కాలనీలో హల్చల్ చేస్తుంటాడు. కాసుల కోసం వెంపర్లాడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ మున్సిపల్ అనుమతులు లేకుండా వ్యాపార సముదాయాలు నిర్మించడం వాటిని అద్దెకు ఇవ్వటం. పైరవీలతో మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టేలా అనుమతులు లేకుండానే వ్యాపార సముదాయాల నిర్మాణానికి స్వీయ అనుమతులు ఇవ్వడం విశేషం. కొంతమంది మీడియా మిత్రులతో సన్నిహితంగా ఉంటూ తన అక్రమాలు కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుంటాడు. గత ప్రభుత్వంలోని మంత్రి తనకు ఇష్టం లేకుండా బలవంతంగా కండువా మార్చాడని అప్పుడు ప్రస్తుత మంత్రి పార్టీలోకి రావాలని బలవంతం చేస్తేనే పార్టీ మారానని ఇప్పుడు సన్నిహితులతో కోతలు కోస్తుంటాడు. ఒకటా, రెండా అక్రమాలకు కేరాఫ్ గా మారిన తాజా మాజీ పై చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రభుత్వ స్థలం అనేది కనిపించకుండా పోతుందని స్వయంగా కాలనీవాసులు పెద్దాయనకు,



ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయడం గమనార్హం. ఊసరవెల్లి కూడా సిగ్గుపడేలా ప్రవర్తిస్తున్న ఇతగాడికి రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్టు ఇవ్వద్దంటూ వార్డు ముఖ్యులు పదుల సంఖ్యలో పార్టీ పెద్దలకు లేఖలు రాయడం విశేషం.

## గజ్వేల్ మార్కెట్ యార్డ్ వద్ద బీఆర్ఎస్ భారీ రైతు దీక్ష

వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్, 27 మే 2026 : నేటి శుభోదయ:వడ్ల కొనుగోళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భారీ రైతు దీక్ష, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు కనీసం 30 శాతం వడ్లను కూడా కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. ఇంకా 70 శాతం వరి ధాన్యం ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లోనే మూలపడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ వడ్లను కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు పంపించాలని, రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం భారతదేశానికే అన్నపూర్ణగా మారిందని వంటేరు గుర్తుచేశారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళ్ళు



తెరిచి, ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యంతో పాటు నిన్న కురిసిన అకాల వర్షాలకు తడిసిన వరి ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. ఈ మేరకు గజ్వేల్ ఆర్డీఓకు రైతుల పక్షాన వినతిపత్రం అందజేశారు. రైతులకు తక్షణమే గన్నీ బ్యాగులు, రవాణాకు ట్రక్కులను అందుబాటులోకి ఉంచాలని అధికారులను కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే గ్రామగ్రామాన వేలాది మంది రైతులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తామని, రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వంటేరు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు గజ్వేల్ ప్రాంత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ మద్భాగవత సప్తాహ మహోత్సవ కరపత్రికను పులిమామిడి రాజుకు అందజేయుట



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట పట్టణంలో శ్రీమద్భాగవత సప్తాహ మహోత్సవాలు స్థానిక శ్రీ మాణిక్ ప్రభు మందిరంలో మే 31వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు శ్రీ మద్భాగవత సప్తాహ మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడుతున్నట్లు మందిర భక్త బృందం ఒక ప్రకటనలో తెలిపింది. సర్వతోముఖి మహాయోగి శ్రీ సద్గురు బాలమార్తాండ మహారాజ్ గారి దివ్య మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. ఇట్టి కార్యక్రమాలు ?శోభాయాత్రతో ప్రారంభమవుతాయన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజును ముఖ్య అతిథులుగా కరపత్రికను అందజేసి ఆహ్వానించారు. ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు అనగా మే31 (ఆదివారం) ఉదయం 8:00 గంటలకు శ్రీ మద్భాగవత పురాణ గ్రంథం మరియు శ్రీ భాగావత్ శ్రీమన్ శ్రీ భక్త సురేష్ గారి భవ్య శోభాయాత్ర నిర్వహించబడుతుంది. రోజువారీ కార్యక్రమాల వివరాలు (మే 31 నుండి జూన్ 6 వరకు):ఉదయం 9:00 నుండి 10:00 వరకు: పూజా నిర్వహణ మరియు గీతా జ్ఞాన తరంగిణి వారిచే 'శ్రీ మద్భగవద్గీత' పారాయణము. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు: శ్రీ మద్భాగవత ప్రవచనము. మధ్యాహ్నం 12:30 గంటలకు: ప్రసాద వినియోగము (తీర్థ ప్రసాదాలు)?సాయంత్రం 4:30 నుండి 5:00 వరకు: భజన - నామస్మరణ ?సాయంత్రం 5:00 నుండి రాత్రి 7:00 వరకు: శ్రీ మద్భాగవత ప్రవచనము. రాత్రి 7:00 నుండి 9:00 వరకు: భజన మరియు నివేదన. మానవ జన్మ సార్థకతకు, మోక్ష సాధనకు శ్రీ మద్భాగవత పురాణ శ్రవణం ఎంతో విశిష్టమైనదని నిర్వాహకులు పేర్కొన్నారు. కావున సదాశివపేట మరియు పరిసర ప్రాంతాల భక్తులు, సద్గురు బంధువులు అందరూ ఈ ఆధ్యాత్మిక సత్కార్యంలో పాల్గొని, ప్రవచనాలు విని, భగవత్ ప్రసాదాన్ని స్వీకరించి తరించాల్సిందిగా పులిమామిడి రాజు పిలుపు నిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో యం.మనోహర్, సుధాకర్ రెడ్డి, పండాల జగదీశ్వర్ పంతులు, కుల్బగూర్ విజయకుమార్ చిదానందం, వాదోని చంద్రశేఖర్, విజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## అక్రమంగా తరులుతున్న బెల్లం, పటిక పట్టివేత



- గుంటూరు టూ మహాబూబాబాద్ ఇరువురు అరెస్ట్

కారు, సెల్ఫోన్ లు స్వాధీనం

నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నాటు సారా తయారీ కి ఉపయోగించే ముడి సరుకు పదార్థాలను అక్రమంగా తరలిస్తుండుగా పట్టుకుని, ఇరువురు వ్యక్తులను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ రమేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ లోని గుంటూరు నుంచి తెలంగాణ లోని మహబూబాబాద్ జిల్లా కు అక్రమంగా సారా తయారీ కి ఉపయోగించే బెల్లం 500 కేజీల, 50 కేజీల పటిక లను కారులో తరలిస్తుండుగా స్థానిక ఎక్సైజ్ పోలీసులు ముదిగొండ మండలం లోని ' వల్లభి గ్రామం వద్ద తనిఖీలు చేస్తున్న సందర్భంగా పట్టుబడ్డారు. మహబూబాబాద్ జిల్లా లోని పలు తండాలకు నాటు సారా తయారీ కి అవసరమైన ముడి సరుకు ను గుంటూరు నుంచి సరఫరా చేస్తున్నారు. కారు లో మహబూబాబాద్ జిల్లా కు చెందిన కర్లపాటి స్వామి, ఎస్.యాకూబ్ లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కారు తో పాటు రెండు సెల్ఫోన్ లు స్వాధీనం చేసుకున్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనితను పరామర్శించిన సంగారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి: ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చెందిన అనిత సంగారెడ్డి మెడికల్ కాలేజీలో కాంట్రాక్టు పద్ధతిన శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆమె మూడు నెలలుగా జీతం రావడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పందించారు. ఈరోజు సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అనితను ఎమ్మెల్యే పరామర్శించారు. చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన ఆమెతో మాట్లాడి ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తమ కుటుంబంలో కొనసాగుతున్న భూ వివాదాలు, తరచూ జరుగుతున్న గొడవల కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఈ నిర్ణయం తీసుకున్నానని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే జీతం విషయంలో గత నెల జీతం ఇప్పటికే అందుకున్నానని తెలిపారు. ఇదే సమయంలో పోలీస్ స్టేషన్‌కు రావాలని సమాచారం రావడంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రత్యేకంగా వ్యక్తిని పంపించి ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వేతనాల సమస్యల వల్ల ఎవరూ ఆత్మహత్యాయత్నాలకు పాల్పడొద్దని సూచిస్తూ, ప్రతి కార్మికుడికి తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్, శ్రవణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మనీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం, ఆదుకోవాలని రైతుల ఆవేదన!



వర్గల్, 27 మే 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. మైలారం ఐకేపీ సెంటర్ పరిధిలోని పలు గ్రామాల రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం ఈ వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. మైలారం, షేర్ పల్లి, చౌదర్ పల్లి, చాంద్ ఖాన్ మక్త, జబ్బాపూర్, సింగయి పల్లి, గౌరారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కుప్పలు నీటిపాలు కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు మాట్లాడుతూ రాత్రి ఒక్కసారిగా కురిసిన వర్షానికి వడ్లు తడిసిపోయి కోలుకోలేని నష్టం జరిగిందని కన్నీరుమున్నీరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పంటను సకాలంలో కొనుగోలు చేసి ఉంటే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని మండిపడ్డారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే తాము నష్టపోవాల్సి వచ్చిందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి నిబంధనలు పెట్టకుండా పూర్తిగా కొనుగోలు చేసి, నష్టపోయిన తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నర్ర కుమార్, రాచబోయిన కుమార్ గౌడ్, కుకునూర్ కనక గౌడ్, ఎర్రవాడ ప్రవీణ్, బాకీ శేఖర్, చాకలి దశరథ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## - పంట అవశేషాలను కాల్చొద్దు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి


**- రైతులకు అవగాహన కల్పించిన**

**వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి బాలబత్తుల**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాథపాలె :మండలంలోని మల్లెపల్లి గ్రామాల్లో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి బాలబత్తుల మాట్లాడుతూ పంట అవశేషాల కాల్చివేత వల్ల కలిగే నష్టాలు వివరించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యం లో రైతులునకిలీ విత్తనాల పట్ల అప్రమత్తం గా ఉండాలన్నారు. నేల నమూనా సేకరణ పద్ధతులు, భూసార పరీక్షలను నిర్వహించిన తరువాతే పంటలు ఎంచుకుని దానికి తగిన విధంగా విత్తనాలను ఎంచుకోవాలన్నారు. గ్రామాల్లో లూసు విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరిగి పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని చెప్పారు. ముఖ్యంగా గడ్డి, కంకి, చెత్తను కాల్చడం వల్ల నేలలో తేమ శాతం తగ్గిపోవడంతో పాటు భవిష్యత్తులో పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందన్నారు.రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని నేలలో కలియదున్నడం ద్వారా సేంద్రియ ఎరువులుగా మార్చుకోవచ్చని సూచించారు. దీని వల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడి పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. అలాగే జీవామృతం, ఘన జీవామృతం, వర్మీ కంపోస్ట్ వంటి సహజ వ్యవసాయ పద్ధతులను రైతులు అనుసరించాలని సూచించారు.అదే విధంగా ప్రస్తుతం మార్కెట్లో నకిలీ విత్తనాలు అధికంగా విక్రయించబడుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల నుంచే కొనాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని తెలిపారు. విత్తన సంచిపై ఉన్న లేబుల్, గడువు తేదీ, మొలక శాతం, కంపెనీ వివరాలు తప్పకుండా పరిశీలించాలని సూచించారు. నకిలీ విత్తనాల వాడకం వల్ల మొలకలు సరిగా రాకపోవడం, దిగుబడి తగ్గిపోవడం, రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంటుందని వివరించారు.

## నెహ్రూ విగ్రహానికి నివాళులర్పించిన సుడా చైర్మన్, గ్రంధాలయ చైర్మన్, మార్కెట్ చైర్మన్, అర్బన్ డిసిసి అధ్యక్షులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశ తొలి ప్రధాని, ఆధునిక భారత నిర్మాణ శిల్పి, పండిత్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాల్వొడ్డు నెహ్రూ చౌక్ నందు నిర్వహించిన నెహ్రూ వర్ధంతి కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నెహ్రూ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, భారతదేశ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసిన దూరదృష్టి గల నాయకుడు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచారని,పారిశ్రామిక అభివృద్ధికి, విద్యా విస్తరణకు, శాస్త్ర సాంకేతిక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు.ఐఐటీలు, భారీ ఆనకట్టలు, ఉక్కు కర్మాగారాలు, శాస్త్రీయ పరిశోధనా సంస్థలు ఇవన్నీ ఆయన ఆలోచనల ఫలితాలే అని,"పిల్లలే దేశ భవిష్యత్తు" అని నమ్మిన నాయకుడిగా పిల్లలందరికీ "చాచా నెహ్రూ"గా చిరస్మరణీయులయ్యారని తెలిపారు.మత సామరస్యం,



జాతీయ ఐక్యత, సెక్యులర్ భావజాలం ఇవన్నీ ఆయన జీవితాంతం కాపాడిన విలువలు, భిన్నత్వంలో ఏకత్వం భారత బలమని ప్రపంచానికి చాటి చెప్పారని గుర్తు చేశారు.ఈ రోజు ఆయనను స్మరించుకుంటూ మనం తీసుకోవాల్సిన సందేశం ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం, దేశ అభివృద్ధి కోసం కలిసి పనిచేయడం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ, షేక్ రజ్జి, నాళం సతీష్, రుద్ర గాని ఉపేందర్, అల్లే సాయికిరణ్, ధనాల వెంకటరమణ, కోసూరు ప్రసాద్, కోనేటి నారాయణ, పాలకుర్తి నాగేశ్వరరావు, ఏలూరు శ్రీనివాసరావు, జాకీర్, దేవర వెంకన్న, తొగరు భాస్కర్, జానీ, బాల్దే నాగేశ్వరరావు, కన్నం రమేష్, కాటం యాదయ్య, జెట్ట కృష్ణయ్య, మరాఠి రమేష్, ఎమ్మే రామకృష్ణ, గోనెల లక్ష్మణ్, అద్దంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఎన్ ఎస్ పి కాలువ స్థలం దర్జాగా కబ్జా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నడి రోడ్డు లో ఉన్న మమతా రోడ్డు నుండి గొల్లగూడెం కు పోయే రోడ్డుకి ఎడమవైపు ఉన్న స్థలం కార్పొరేషన్ పరిధిలో గల 11 వ డివిజన్ లో ఎన్ ఎస్ పి కాలువ స్థలం సుమారు 200 గజాలు ఆక్రమణకు గురవుతుంది. దర్జాగా పట్టపగలు కబ్జా చేస్తూ ఉన్న స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ సోదరుడు ఎటువంటి డాక్యుమెంట్స్ లేకున్నా ఐరన్ పోల్స్ తో నిర్మాణం చేస్తున్నారు. పాత ఎన్ఎస్పి కాలువ స్థలం గజం ధర 50 వేల రూపాయలు ఉంటుంది సుమారు కోటి రూపాయలు విలువ గల భూమిని దర్జాగా కబ్జా చేస్తూ ఉన్న ఆ కార్పొరేషన్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉండటాన్ని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేదలు,సామాన్యులు గుడిసెలు వేసుకుంటే కూల్చివేత హైడ్రా పేరుతో హడావుడి చేసే అధికారులు ఇప్పుడు ఎటుపోయారు అని స్థానికులు వాపోతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలకు, అంగన్వాడి స్కూలుకు ప్రథమ చికిత్స కేంద్రానికి చక్కగా పనికొస్తుంది అని ఆ ప్రాంత వాసులు తెలిపారు. అలాంటి లక్షల రూపాయలు స్థలాన్ని వారు కబ్జా చేస్తుంటే అడిగే నాథుడే లేకుండా పోయింది . ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు కళ్ళు తెరిచి చూడండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా లక్షల రూపాయల ప్రజాధనాన్ని వృథాగా పోనీయకుండా చేయాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## బాల్య వివాహాలు వద్దు పడమటి తండా గ్రామంలో అవగాహన సదస్సు

**= సర్పంచ్ వినోద్ రాథోడ్**

**18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు, 21 ఏళ్లు నిండిన తర్వాతే అబ్బాయిలకు వివాహాలు = సర్పంచ్ వినోద్ రాథోడ్**



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పడమటి తండా గ్రామ సర్పంచ్ వినోద్ రాథోడ్ మాట్లాడుతూ...బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, చిన్న వయస్సులో వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని అలాగే 18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మాయిలకు మరియు 21 ఏళ్లు నిండిన తర్వాత అబ్బాయిలకు వివాహాలు చేయాలని వినోద్ రాథోడ్ ఈ సందర్భంగా తెలియజేశారు లేనియెడల బాల్యవివాహాలు చేసినట్లయితే లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కార్యగర శిక్ష మరియు



రెండు లక్షల రూపాయల వరకు జరిమానా ఉంటుందని పేర్కొన్నారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే వెంటనే ఈ నెంబర్లకు సంప్రదించాలని కోరారు 1098 100 112 181 నెంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ కాట్రావత్ వినోద్ రాథోడ్, ఉప సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు శ్రీను, సేవ్య, రాజేష్, బుజ్జి, జ్యోతి, గ్రామ సెక్రటరీ దివాకర్ మరియు గ్రామ మహిళా తల్లులు అందరు పాల్గొన్నారు

## దేవరకొండ నాగాచారి కి నివాళులు అర్పించిన ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ యూనియన్ అధ్యక్షులు వంగాల కొండలరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం శ్రీకృష్ణ నగరకు చెందిన టూవీలర్ మెకానిక్ దేవరకొండ నాగాచారి మృతి పట్ల ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు వంగాల కొండలరావు సంతాపం , కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బుధవారం నాగాచారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం దేవరకొండ నాగాచారి అంత్యక్రియలు ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ మృతి చెందిన నాగాచారి కుటుంబానికి తోటి మెకానికులందరూ ప్రస్తుతానికి 60 వేల రూపాయలు అందించారు . ఈరోజు యూనియన్ ఉండటం వల్ల ఇలాంటి కార్యక్రమం చేయడం జరిగింది. మెకానిక్ అందరూ వారి కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ సోదరులందరూ పాల్గొన్నారు.

## కేశంపేటలో మహిళా వారోత్సవాల సమావేశం




కేశంపేట, నేటి శుభోదయ :కేశంపేట మండలంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా మండల సమైక్య జనరల్ బాడీ మీటింగ్‌ను ఘనంగా నిర్వహించారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళా సంఘాల బలోపేతం, పొదుపు అలవాట్లు, ఆరోగ్య పరిరక్షణ, పోషకాహార కార్యక్రమాలపై విస్తృత అవగాహన కల్పించారు.అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, లక్ష్యాలు, గ్రామ స్థాయిలో అమలు చేయాల్సిన అభివృద్ధి పనులు మరియు ఇప్పటివరకు సాధించిన ప్రగతి వివరాలను సభ్యులకు తెలియజేశారు. మహిళా సంఘాలు మరింత చురుకుగా పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, సీడిపిఓ ఉదయ, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఎపిఎం కవిత, ఎంఎస్ ఓబీ భాగ్యలక్ష్మి, గీత, ఎంఎస్ ఈసి సభ్యులు, అన్ని సీసీ లు, వివోఏ లు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## పేదల సంక్షేమం కోసం కృషి : భట్టి విక్రమార్క మల్లు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం 'సంజీవరెడ్డి భవన్'లో నిర్వహించిన జిల్లా పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం, భవిష్యత్తు రాజకీయ కార్యాచరణ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే అంశాలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు



అందించవచ్చని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో జిల్లాలో చేపట్టబోయే ప్రజా చైతన్య కార్యక్రమాలు, రాజకీయ వ్యూహాలపై కమిటీ సభ్యులతో కలిసి విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో డీసీసీ నూతి సత్యనారాయణ గౌడ్ , జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ సున్నం రాధ19వ వర్ధంతి



చింతూరు, నేటి శుభోదయ ::: వీఆర్ పురం మండలంలోని గుల్లెట్ వాడ గ్రామం లో 19 సంవత్సరాల క్రితం పోలీసుల ఎన్కౌంటర్లో మృతి చెందిన కామ్రేడ్ సున్నం రాధ 19వ వర్ధంతి ని ఘనంగా బుధవారం నిర్వహించారు. న్యూ డెమోక్రసీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు, రైతు కూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజా దూలన్న ఆధ్వర్యంలో వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కుంజా దూలయ్య మాట్లాడుతూ సున్నం రాధ, రేవుల సుధాకర్ ఆశయాలను సాధిద్దామని పేర్కొన్నారు. సమావేశంలో న్యూ



డెమోక్రసీ నాయకులు గొర్రె సత్యనారాయణ, వంజం మూర్తి, సున్నం రంగమ్మ, గుట్టప్ప, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ యోగ ఫ్రీ ప్రాక్టీస్



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు లోని శబరి నది ఒడ్డున బుధవారం జూన్ 25 ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా యోగ నిర్వహించారు.చింతూరు సబ్ డివిజన్ పోస్టల్ డిపార్ట్మెంట్, బ్రాంచి ఆఫీస్ సిబ్బంది ఆధ్వర్యంలో యోగ ఫ్రీ ప్రాక్టీస్ నిర్వహించారు. సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ సిబ్బంది,పోస్టల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొని యోగా శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షుడు డాక్టర్ యస్ కే హనీఫ్ యోగ గురించి శిక్షణ ఇచ్చారు. భవిష్యత్తులో అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా శిక్షణ తప్పనిసరి అని ప్రతి ఒక్కరు నియమ నిబంధనలతో యోగా నేర్చుకుని సమాజానికి దేశానికి ఆదర్శంగా ఆరోగ్యంగా ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది కృష్ణ, కృష్ణ అర్జున్, అల్లి శ్రీను, రవ్వ సీతారామయ్య, అల్లి హిరణ్, పులి వెంకటనారాయణ, రవితేజ అభిరామ్ కృష్ణ మనీ కంట, ధనరాజ్, భాస్కర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

**- ఘనంగా వర్చువల్ డిజిటల్ మహానాడు**



వరంగల్ ప్రతినిధి,మే 27 (నేటి శుభోదయ) :తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సిద్ధాంతాలు, అభివృద్ధి దృక్పథం, ప్రజాసేవ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడమే ధ్యేయంగా మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు ప్రకటించారు. తెలంగాణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఇన్చార్జ్ చాడ మరియా అధ్యక్షతన టిడిపి వర్చువల్ డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని బుధవారం వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ లో ఓప్రైవేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు దేశ అభివృద్ధికి ముఖ్యంగా హైదరాబాద్ తెలంగాణ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేశారు. హైదరాబాదులో ఐటీ రంగా విస్తరణ మౌలిక వసతుల అభివృద్ధి యువతకు ఉపాధి అవకాశాల కల్పనతో హైదరాబాద్ నగరాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు సురేఖ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్, నాయకులు జి.ఎల్ శ్రీధర్, పాషికంటి రమేష్, శరత్ హనుమకొండ సాంబయ్య, నల్లకుంట రవి, నాగవెల్లి సురేష్, బైరపాక ప్రభాకర్, ముక్కిరాల జనార్దన్ రావు, కందుకూరి నరేష్, పిట్టల శ్రీనివాస్, పోతరాజు అనిల్, నీలం పరుశురాములు, నల్ల రవి, తదితరులు పాల్గొన్నారు.



# యువజన సంఘాల స్థాపన కోసం కృషి చేస్తాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: మీరా యువభారత్ తెలంగాణ ఖమ్మం జిల్లా లో నూతన యువజన సంఘాల స్థాపన కొరకు తెలంగాణ వ్యాప్తిలో భాగంగా ఖమ్మం జిల్లా లో జక్కేపల్లిలోని నూతన యువజన సంఘాల స్థాపన కొరకు మేరా యువ భరత్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడి దేశం కోసం మీ గ్రామాల కోసం స్వచ్ఛందంగా సేవ చేయడానికి ముందుకు రావాలని అలా ముందుకు వచ్చిన యువజన సంఘానికి మైభారత్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని మై భారత్ నిర్వహిస్తున్నటువంటి యువత అభివృద్ధికార్యక్రమాలు అన్నీ కూడా ఉపయోగించుకోవాలని యువత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఖమ్మం జిల్లా యువ అధికారి రాంబాబు అకౌంట్స్ ఆఫీర్ కే భానుచందర్ మీకు ఉత్సాహపరిస్తూ మిమ్మల్ని ముందుకు నడిపిస్తారు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అడిషనల్ స్టేట్ డైరెక్టర్ రాజేష్, ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమల పాపయ్య, భీమ్ రావు రాంజీ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య , కళ్ళం అంజిరెడ్డి, దార నరేష్ నూతన యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలి

**: తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**- గురుకుల పాఠశాలల్లో ప్రతి సీటు భర్తీ కావాలి, నిర్లక్ష్యానికి తావులేదు**

**- సీట్లు భర్తీ కాని పాఠశాలలపై ప్రత్యేక అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాబోయే విద్యా సంవత్సరానికి గురుకులాలు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సంబంధిత అధికారులతో కలిసి గురుకుల, సంక్షేమ వసతి విద్యాసంస్థలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో ప్రతి సంవత్సరం గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సీట్లు పూర్తిగా భర్తీ కాని రెసిడెన్షియల్ పాఠశాలలపై ప్రత్యేకంగా అధ్యయనం చేసి కారణాలు గుర్తించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని వసతి విద్యా సంస్థలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వేసవి కాలంలోనే అవసరమైన మరమ్మతులు, మౌళిక వసతుల పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలలో డైట్ ఛార్జీలు, మెనూ వివరాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని తెలిపారు. ప్రతి గురుకుల విద్యాసంస్థకు ఒక జిల్లా అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారు ప్రతి నెల పాఠశాలలను సందర్శించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి తనిఖీ నివేదికలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. వైద్యులు కూడా ప్రతి నెల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని తెలిపారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాల పరిస్థితిపై సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు నిరంతరం చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఐదు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాల పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో ఎన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయో, యంగ్ ఇండియా పాఠశాలలు పూర్తయ్యాక ఎన్ని తరలించవచ్చో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రాంతీయ సమన్వయ కర్తలు వచ్చే 12 రోజుల్లో అన్ని పాఠశాలలను చెక్‌లిస్ట్ ప్రకారం పరిశీలించి సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరానికి



పాఠ్యపుస్తకాలు, యూనిఫాం లు విద్యార్థులకు సకాలంలో అందించడాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. విద్యపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, భారీగా నిధులు వెచ్చిస్తున్న నేపథ్యంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేశారు. సిబ్బంది జీతాలు, డైట్ ఛార్జీలు, అద్దెల చెల్లింపులు ప్రభుత్వం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నదని తెలిపారు. మరమ్మతుల నిధులు కూడా విడుదల చేస్తున్న నేపథ్యంలో పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పనుల బిల్లులు అధికంగా క్లియర్ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ పనుల బిల్లుల చెల్లింపులకు డీఎంఎఫ్‌టీ నిధులను కూడా వినియోగిస్తామని చెప్పారు. విద్యా సంస్థ లకు ఉచిత విద్యుత్ అందుతున్న నేపథ్యంలో స్వంత భవనాల్లో నడుస్తున్న గురుకులాల్లో సోలార్ ప్యానెల్‌ల ఏర్పాటు కోసం కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గురుకులాల ప్రాంతీయ సమన్వయకర్తలు, ఎస్ఈ, ఎన్పిడిసిఎల్ శ్రీనివాస్, విద్యా శాఖ సంబంధిత అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్య, వైద్యం టిఆర్ఎస్ పార్టీ లోనే సాధ్యం

**= బేగరీ రాజు. మే 30వ తేదీన టిఆర్ఎస్ జండా పండుగని విజయవంతం చేద్దాం**





( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:)తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ బేగరి రాజు తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్ విద్య వైద్యం తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే టీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని టిఆర్ఎస్ పార్టీ చేవేళ్ల నియోజకవర్గం ఇంచార్జి బేగరి రాజు అన్నారు బుధవారం నాడు మొయినాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ మొయినాబాద్ మండల ఇంచార్జి ఎండీ అన్వార్ ఖాన్, మేకగూడెం బిక్షపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) బేగరి రాజు తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ బేగరి రాజు తెలంగాణ జాగృతి బీసీ విభాగం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కుమ్మరి శివశంకర్, మాట్లాడుతూ ఈ నెల మే 20వ తేదీ నుండి జూన్ 20వ తేదీ వరకు రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే మే 30వ తేదీన మొయినాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ జండా ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితమ్మ ఉన్నారని వారు తెలియజేశారు తెలంగాణ టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలియజేశారు కల్వకుంట్ల కవితమ్మ తీసుకున్నఉచిత విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం,సామాజిక న్యాయం, హామీలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీలో కష్టపడే వాళ్లకు సంసిద్ధ స్థానము ఉంటుందని వారు గుర్తు చేశారు 30వ తేదీన జరుగు ఈ కార్యక్రమం జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ రక్షణ సేన మొయినాబాద్ మున్సిపాలిటీ నాయకులు షేక్ మహ్మద్ నూర్ భాయ్, తెలంగాణ జాగృతి మొయినాబాద్ మండల అధ్యక్షులు సంగేరి నాగేష్, తెలంగాణ రక్షణ సేన యూత్ అధ్యక్షులు పవన్, తెలంగాణ రక్షణ సేన మొయినాబాద్ మండల నాయకులు చాకలి విక్రం, కావలి శ్రీను ముదిరాజ్,బొక్క సురేందర్ రెడ్డి బొక్క రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మలని రాజు, చాకలి వినోద్ కుమార్, గాండ్ల సంతోష్ కుమార్,బోడ భాస్కర్, నాగారం కృష్ణ యాదవ్, పెద్దింటి శ్రీశైలం ముదిరాజ్, కావలి అమర్ యాదవ్, ఎండి అలీ, ఎండి ఇనాయత్, ఎండి ఏయా,ఎండీ రాపిక్, షేక్ మమ్మద్ అమిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలిక ను వేధించిన కేసు లో ఏడు సంవత్సరాల జైలు శిక్ష

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణం నకు చెందిన నిందితుడు బోయినపల్లి వీరబాబు (41)కు మైనర్ బాలిక ను వేధించిన కేసు లో ఏడు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 50 వేల రూపాయి ల జరిమాన విధిస్తూ ఖమ్మం జిల్లా ఫోక్స్1 ఇన్ ఛార్జ్ న్యాయాధికారి మొదటి అధనపు జిల్లా న్యాయాధికారి బాకరాజు శ్రీనివాసరావు బుధవారం తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 28 మే2023 నాడు మైనర్ బాలిక కు మాయమాటలు చెప్పి ఇంటి లో కి తీసుకొని పోయి నిందితుడు మైనర్ బాలిక ను వేధించినాడని 28 మే 2023 న ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కేసు ను విచారించి కోర్టులోచార్జెషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు.ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి లైజన్ ఆపీసర్ శ్రీనివాస్ హోమ్ గార్డు చిట్టిబాబు లు సహకరించారు.

# కైతలాపూర్‌లో 62 మంది నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ




కూకట్పల్లి (నేటి శుభోదయ ) మే 27:.కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని కైతలాపూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను 62 మంది నిరుపేదలకు కేటాయించగా, వాటి పట్టాలను మంత్రి ఈరోజు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఒక లబ్ధిదారుడి ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెట్రోల్ బంకుల కేటాయింపు, కొత్తగా కొనుగోలు చేసే బస్సులను మహిళా సంఘాలకు అప్పగించడం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ, కూకట్పల్లి నియోజకవర్గంలో అధిక శాతం నిరుపేదలు నివసిస్తున్నారని, వారికి మరింత నిధులు కేటాయించి అదనంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కలెక్టర్ మనో చౌదరి, జోనల్ కమిషనర్, ఎమ్మార్వోతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై అఖిలపక్ష నాయకులతో ఎంఆర్ఓ సమావేశం



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి ):18 సంవత్సరాలు నిండిన వారికి కొత్త ఓటరు కార్డు నమోదు.ఓటరు కార్డుల్లో తప్పుల సవరణ.మరణించిన వారి పేర్ల తొలగింపు.నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంస్థానిక తహశీల్దార్ (వీ=ా) కార్యాలయంలో బుధవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎంఆర్ఓ గారు ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా చేపట్టాల్సిన చర్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.?ఈ సందర్భంగా తహశీల్దార్ (వీ=ా) గారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు (దీూాం) ఈ ప్రక్రియలో చురుగ్గా పాల్గొని సహకరించాలని కోరారు.కొత్త ఓటరు నమోదు 18 సంవత్సరాలు నిండిన వారు జనవరి 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. ఇందుకోసం ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.తప్పుల సవరణ ప్రస్తుతం ఉన్న ఓటరు కార్డుల్లో పేర్లు, ఇంటి నంబర్లు, వయస్సు, ఫోటోలు లేదా తండ్రి/భర్త పేర్లలో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిచేసుకోవడానికి ఫారం-8 ను ఉపయోగించవచ్చని తెలిపారు.మరణించిన వారి పేర్ల తొలగింపు గ్రామాల్లో/వార్డుల్లో చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడానికి ఫారం-7 ద్వారా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అర్హత లేని ఓట్లను తొలగించి, పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడానికి ఇది ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఆన్‌లైన్ ద్వారా కూడా అవకాశం:"ప్రజలు కార్యాలయాల చుట్టూ



తిరగాల్సిన అవసరం లేకుండా 'ఓటర్ల సేవా పోర్టల్' (ఎశేవతీ ూవతీజఱఎవం ూాశీశ్రీుశ్రీ) లేదా 'ఓటర్ హెల్ప్‌లైన్ యాప్' (ఎశేవతీ ఎవశ్రీజూశ్రీఱఅవ ూాజూజూ) ద్వారా ఇంట్లోనే కూర్చుని ఆన్‌లైన్‌లో కూడా కొత్త ఓటుకు, తప్పుల సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చు."రాజకీయ పార్టీల స్పందన:ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో అర్హులైన వారందరికీ ఓటు హక్కు దక్కేలా, బోగస్ ఓట్లు లేకుండా చూసేందుకు తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని అధికారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రతినిధులు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవుల కోసం నివేదిక.!!

**పద్మశ్రీ -మందకృష్ణ..**



హనుమకొండ జిల్లా ప్రతినిధి(మౌళీ ఆర్షం) నేటి శుభోదయ;( మే 27)జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కమిషన్ కు దళిత క్రైస్తవుల కోసం పద్మశ్రీ ' మంద కృష్ణ మాదిగ బుధవారం ఒక నివేదికను సమర్పించినట్లు హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ బుధ వారం ఒక ప్రకటన లో తెలిపారు.దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే అంశంపై అధ్యయనం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చేత నియమించబడినటువంటి ప్రత్యేక కమిటీ చైర్మన్ జస్టిస్ కేజీ బాలకృష్ణన్ కి న్యూడిల్లీలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ' పద్మశ్రీ ' మందకృష్ణ మాదిగ గారు తన నివేదికను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.200 పైగా పేజీలతో కూడిన ఈ నివేదికలో దళిత క్రైస్తవులకు సంబంధించిన విద్యా,వైద్య, సామాజిక ,సాంస్కృతిక , ఆర్థిక పరిస్థితులను పేర్కొంటూ వారికి ఎస్సీ హోదా మరియు రాజ్యాంగ హక్కులను కల్పించాలని కమిటీకి ఎమ్మార్పీస్ తరుపున విజ్ఞప్తి చేశారు.అలాగే 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు మరియు సామాజిక వివక్షత , రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న ఇతర అంశాలు కమిషన్కు చెప్పారు.కుల వ్యవస్థ ప్రభావం మొదలగు అంశాలను ఈ నివేదికలో పొందుపరిచి సుదీర్ఘ కాలంగా నలుగుతున్న సమస్య పరిష్కారం కోసం కమిటీ ముందు కొన్ని ప్రతిపాదనలు పెట్టడం అధ్యక్షుడు సుకుమార్ మాదిగ తెలిపారు

# పోక్సో కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు, యాభై వేలు జరిమానా

**- ప్రాసిక్యూషన్ సహకరించిన అధికారులును అభినందించిన పోలీసు కమిషనర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంటి బయట ఆడుకుంటున్న ఐదేళ్ల బాలికను బాధితురాలి ఇంటి పక్కనే ఉంటున్న బోయినపల్లి వీరబాబు 40సం, మాయ మాటలతో తన ఇంట్లోకి తీసుకెళ్లి లైంగికదాడికి ఒడిగట్టిన నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు యాభై వేల రూపాయలు జరిమానాలు విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి బి. శ్రీనివాసరావు బుధవారం తీర్పు వెల్లడించారని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు.ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2023 మే 28 న నిందితుడైన ఖమ్మం రూరల్ మండలానికి చెందిన బోయినపల్లి వీరబాబు బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి టివి సౌండ్ ఎక్కువ పెట్టి లైంగిక దాడికి పాల్పడినట్లు బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 279/2023.ఎస్ సి .పొక్సో .40/2023 యు/ఎస్ 323 354 (ఏ)(బి) 506 ఐపిసి సెక్షన్ 8 ఆఫ్ పొక్సో చట్టం, 2012 కింద కేసు నమోదు చేసిన అనంతరం విచారణ, సాక్ష్యాధారాల సేకరణ వేగవంతంగా పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు పూర్వపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడి పై మోపిన నేరం రుజువు కావడంతో తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు ప్రాసిక్యూటర్ శరత్ కుమార్ రెడ్డి వాదించారు. విచారణ అధికారులు ఎస్సై వెంకటకృష్ణ, భరోసా లీగల్ ఆఫీసర్ ఎం.ఉమారాణి, కోర్టు కానిస్టేబుల్ ఎం. వెంకయ్య , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ శ్రీకాంత్, హోం గార్డ్ చిట్టిబాబు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నిలవాలి

**భవన నిర్మాణానికి రూ.10 లక్షల సహాయం ప్రకటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



నేరెడ్ మెట్, మే 27,ప్రభాత వార్త : జర్నలిస్టుల సంక్షేమం పట్ల తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ భవనం పార్లమెంట్ సెగ్మెంట్‌కు తలమానికంగా నిలిచేలా నిర్మించాల్సిన అవసరం ఉందని మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. వాయుపురిలో నిర్మాణంలో ఉన్న మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ భవనాన్ని బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, భవన నిర్మాణం పూర్తి చేసేందుకు తన వంతుగా రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తానని ప్రకటించారు. జర్నలిస్టుల అభ్యర్థన మేరకు తక్షణ సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గాలలో ఒకటని, అలాంటి ప్రాంతానికి ప్రతిష్ఠాత్మకంగా నిలిచే విధంగా ప్రెస్ క్లబ్ భవనం ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఒకతాటిపైకి వచ్చి ప్రెస్ క్లబ్ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని సూచించిన ఎమ్మెల్యే, ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా క్లబ్ నిర్మాణం పూర్తయ్యేలా అందరూ కలిసి కృషి చేయాలని



పిలుపునిచ్చారు. అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్లు అందేలా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. జర్నలిస్టుల ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ భవనం త్వరలో పూర్తవుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నాయకులు, స్థానిక బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖమ్మం 8వ డివిజన్‌లో కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జా యత్నం

**- అధికార పార్టీ నేతల భూ బాగోతాన్ని బట్టబయలు చేసిన వైనం**

**- ఆ ప్రాంత ప్రజల పోరాటంతో ప్రభుత్వ ఆధీనంలోకి స్థలం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ 8వ డివిజన్‌లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇరువురు నాయకులు సాగించిన భూ బాగోతం తాజాగా వెలుగులోకి వచ్చింది. అధికార దర్పంతో ప్రభుత్వ భూమిని సొంత ఆస్తిలా భావిస్తూ కొందరు కాంగ్రెస్ నాయకులు వ్యవహరించిన తీరు స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.స్థానిక సమాచారం ప్రకారం, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ నాయకుడు "నేనే తహసీల్దార్... నేనే ఆర్డీవో... నేనే మంత్రి..." అన్నట్టుగా అధికార అహంకారంతో వ్యవహరిస్తూ జేసీబీలు పెట్టించి ప్రభుత్వ స్థలాన్ని లెవెలింగ్ చేశాడు. అనంతరం ఆ భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయించేందుకు ప్రయత్నాలు కూడా చేశాడు. ఇదంతా గమనించిన స్థానిక ప్రజలు , బీఆర్ఎస్ నాయకులు వెంటనే రంగంలోకి దిగి ఈ భారీ భూ కబ్జా యత్నాన్ని బట్టబయలు చేశారు. ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకు పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా వేదికల ద్వారా పూర్తి ఆధారాలతో ఈ భూ దందాను ప్రజల ముందుకు తీసుకువచ్చారు.బీఆర్ఎస్ పార్టీ నిరంతర పోరాటం, ప్రజా ఒత్తిడి కారణంగా ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు స్పందించారు. సంబంధిత భూమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూ అక్కడ అధికారిక బోర్డు ఏర్పాటు చేసి స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు.ప్రజా ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ఉన్నవారే భూ కబ్జాలకు పాల్పడటం




దురదృష్టకరమని స్థానికులు మండిపడుతున్నారు. అధికార మదంతో ప్రభుత్వ భూములను దోచుకునే ప్రయత్నాలను బీఆర్ఎస్ పార్టీ అడ్డుకుని ప్రజా సంపదను రక్షించిందని స్థానిక ప్రజలు అభినందిస్తున్నారు."ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్లకు అమ్ముకునే రాజకీయ దందాలకు బీఆర్ఎస్ అడ్డుకట్ట వేస్తుంది. ప్రజా ఆస్తుల పరిరక్షణలో రాజీ ఉండదు" అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేస్తున్నారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**- ఎం.పి.జె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎం.పి.జె) కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిమ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఖుర్బానీ అంటే కేవలం జంతుబలి కాదని, మానవుడు దైవ మార్గంలో తన సర్వస్వాన్ని త్యజించేందుకు చేసే ప్రకటన అని తెలిపారు. దైవాన్ని విశ్వసించడం, మానవులంతా ఒకటేనన్నే భావన కలిగి ఉండడం, తల్లిదండ్రులు--బిడ్డల బాధ్యతలు నిర్వర్తించడం, పొరుగువారి హక్కులను గౌరవించడం, పేదల పట్ల కరుణ చూపడం వంటి విలువలను ఖుర్బానీ సందేశం ద్వారా సమాజానికి తెలియజేస్తుందని అన్నారు. చెడును నిరోధించి మంచిని పెంపొందించడం, కష్టకాలాల్లో సహనంతో వ్యవహరించడం, త్యాగ నిరతిని అలవరచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ విలువలన్నింటిని దివ్య ఖురాన్ స్పష్టంగా బోధిస్తోందని ఆయన తెలిపారు. దైవంపై విశ్వాసం ఉంచి సమాజానికి మేలు చేసే సేవాభావాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలంతా శాంతి, సహనం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలసి బక్రీద్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ షేక్ ఖాసిమ్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎం.పి.జె జిల్లానాయకులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
గురువారం - 28 -మే - 2026

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

**- గాయ్ రక్షక్ దళ్, దేశవ్యాప్తంగా ఏర్పాటు**

**- భారత ఐక్యత కోసం ముస్లింల త్యాగాలు చారిత్రాత్మకం**


**రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ ఆలీ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతీయ సంస్కృతి, సహజీవన స్ఫూర్తి, మానవతా విలువలకు ప్రతీకగా గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోమాత రక్షణ కేవలం ఒక మతానికో, వర్గానికో పరిమితం కాదని, అది భారతీయ సంస్కృతి, జాతీయత, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా "గాయ్ రక్షక్ దళ్" గోవులను గోవధ ఫ్యాక్టరీలకు వెళ్లకుండా ఆపుతామని ఆపిన గోవులను పోలీస్ స్టేషన్కు లేదా గోశాలకు తరలిస్తామని గోశాలలోని ప్రతి గోవుకు బీమా సదుపాయం , పశువైద్యులచే ప్రతి 15 రోజులకు వైద్య పరీక్షలు, ప్రతి గో శాలకు 50 ఎకరాల ప్రత్యేక బీడు భూముల కేటాయింపు గోశాలలో ని పశువుల వివరాలు పోలీస్ స్టేషన్లో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. "హమ్ గాయ్ భక్షక్ నహీ గాయ్ రక్షక్ హై" అనే సందేశాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గోవధ ఫ్యాక్టరీలకు ముస్లిం పేర్లు పెట్టి సామాజిక విద్వేషాలను కొందరు మతోన్మాదులు రెచ్చగొట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. అలాంటి ఫ్యాక్టరీలను నిర్వహించే వారు తమ పిల్లల పేర్లతోనే వ్యాపారాలు కొనసాగించాలని కోరారు. సమాజంలో పరస్పర గౌరవం, బాధ్యతా భావం పెరగాలని హితవు పలికారు. మతాల పేర్లతో విభేదాలు సృష్టించడం కన్నా, భారతీయులుగా ఐక్యంగా నిలబడటమే దేశానికి శ్రేయస్కరమని అన్నారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహనీయుల పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. జాతీయ జెండా రూపకల్పన చేసిన హైదరాబాద్ కు సురయ్యా త్యాబ్జీ, అని "జైహింద్" నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన అబిద్ హసన్ సఫ్రాని, "క్విట్ ఇండియా" నినాదాన్ని యూసుఫ్ మెహర్ అలీ అందించారని , నేతాజీకి కోటి రూపాయల నగదు తన యావదు ఆస్తి ఇచ్చిన అబ్దుల్ హబీబ్ యూసుఫ్ మర్ఫాని, మైసూర్ కు చెందిన హబీబ్ ఉస్మాన్ సేట్ 7000 కోట్లు స్వతంత్ర సంగ్రామంలో గాంధీజీకి ఇచ్చారని భారతమాత కి జై అనే నినాదాన్ని 1817లో అజీముల్లా ఖాన్ వంటి మహనీయులు ఇచ్చారని ఇలా 62,000 మందికి పైగా ముస్లిం వీరులు భారత ఐక్యతకు కృషి చేశారని కొనియాడారు. దేశం అనేది కేవలం భూభాగం కాదని, పరస్పర గౌరవం, సహజీవనం, త్యాగాలతో నిర్మితమైన మహోన్నత భావన అని సయ్యద్ సాదిక్ అలీ పేర్కొన్నారు. గోమాత పరిరక్షణతో పాటు భారతీయుల ఐక్యత కోసం అన్ని వర్గాలు కలిసి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ద్వేషం కన్నా దయ, విభజన కన్నా బంధుత్వం, మతాల మధ్య విభేదాల కన్నా భారతీయత గొప్పదనే సందేశాన్ని ఆయన వ్యాఖ్యలు ప్రతిబింబించాయి. ఈ విలేకరుల సమావేశంలో సయ్యద్ సాదిక్ అలీ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నజీరుద్దీన్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు మహమ్మద్ ఖలీమ్, సైదా, సుభాని, నిజాంపేట్ కార్యదర్శి మున్నా భాయ్, హబీబ్, ఖమ్మం పట్టణ టూ టౌన్ అధ్యక్షులు అల్లా బకష్, ఎండి. షఫీ, ఎండి. గులాం నబి, సారధి నగర్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కార్యదర్శి ఎండి గౌస్, ఎండి. ఖుద్రతుల్లా, ఎండి. హాది, ఎండి. కలీమ్ భాయ్, ఎండి. అమ్జద్ పాషా, అల్లాభక్ష్, ఎస్కె ఆరిఫ్ న్యాయవాది, తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**: రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్‌కు వినతి**



(నిజామాబాద్ రూరల్ సిరికొండ నేటి శుభోదయ ప్రతినిధి )హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిని బుధవారం గడుగు గంగాధర్ ఆధ్వర్యంలో రైతులు కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. సిరికొండ మండలంలోని మారుమూల ప్రాంతమైన జంగిలోడి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జంగిలోడి తండా పరిధిలోని చాలా మంది గిరిజన రైతులకు పోడు భూముల పట్టాలు ఉన్నప్పటికీ, అక్కడ ఉన్న అధికారులు బోర్లు వేయనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, వర్షాధార పంటల సాగును కూడా అధికారులు అడ్డుకుంటున్నారని చైర్మన్‌కు వివరించారు. అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, స్థానిక అధికారులు వీటిని పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు.

చైర్మన్ సానుకూల స్పందన:రైతుల సమస్యలను విన్న వ్యవసాయ శాఖ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అతి త్వరలోనే జిల్లా అధికారులతో మరియు రైతులతో ఒక ఉమ్మడి సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బాధిత రైతులతో పాటు జంగిలోడి తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా గంగాధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: పోలీసు వాహనాల నిర్వహణను మెరుగుపరచడానికి, మరమ్మతులను వేగవంతం చేయడానికి యంటి సెక్షన్ వర్క్ షాప్‌లో ఏర్పాటు చేసిన హైడ్రాలిక్, ఎలక్ట్రో - మెకానికల్ వెహికల్ లిఫ్టర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రోడ్లపై తిరగడం వల్ల వచ్చే వాహన మరమ్మతుల కోసం మెకానిక్ వర్క్ షాప్ లలో గంటల తరబడి కాకుండా నిమిషాల్లో సిద్ధమయ్యే విధంగా వెహికల్ లిఫ్టర్లు కీలక పాత్ర పోషిస్తాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. దీనివల్ల పోలీస్ శాఖ వాహనాల జీవితకాలం పెరగడమే కాకుండా, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, ఏఆర్ ఏసీపీ లు సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగుల్ మీరా పాల్గొన్నారు.



# రాష్ట్రంలో సంచలనంగా మారిన యూట్యూబర్ నిర్వాకుడి వ్యవహారం

**- రోజురోజుకు పెరుగుతున్న బాధితులు- వాట్సాప్ గ్రూపులో విలేకరిని అసభ్యకరంగా మెసేజ్లు పెట్టిన ఓకే సాయి- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చిన విలేకరి**

**- పరారీలో యూట్యూబర్ నిర్వాకుడు**

ఖమ్మం, నేటి శుభోదయ :::ఓ సర్వసాధారణ వ్యక్తి కోట్లను సంపాదించు కున్నాడు. కాస్తో కూస్తే అనుకుంటే పొరపాటు పడినట్లే. వస్తాంగా ఒకసారి అతని గురించి మాట్లాడుకుంటే అతని తండ్రి రైల్వే కూలి పనులకు వెళ్లేవాడు. కానీ అతని కొడుకు మాత్రం కోట్లను సంపాదించాడు అది కూడా చిన్న వయసులోనే. గత మూడు నాలుగేళ్ల క్రితం వారికి సరైన వసతిగృహం కూడా లేదు అలాంటిది కారేపల్లి మండల కేంద్రంలో కోట్ల విలువజేసే లిఫ్ట్ ఉన్న ఇల్లు నే ఏకంగా కట్టించుకున్నాడు. అది ఎలా సాధ్యమని మండల ప్రజలు ఆశ్చర్యపోయారు. వివరాలకు వెళితే సూర్య తండాకు చెందిన ఓ సాధారణ కుటుంబంలో పుట్టిన వ్యక్తి ఈరోజు తెలంగాణ రాష్ట్రం తో పాటు వేరే రాష్ట్రాల్లో కూడా అతని మోసాలకు పాల్పడుతున్నాడు. అసలు ఈ వ్యక్తి ఏం చేస్తాడు అంటే యూట్యూబ్ ఛానల్ పెట్టి ఇందులో పరిచయాలు పెంచుకొని మీకు ఉద్యోగం ఇప్పిస్తానంటూ వేళలో డబ్బులు తీసుకుని వారికి ఉద్యోగం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తాడు. ఇలా లక్షల మంది వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి చివరికి వారి ఫోన్లను లిఫ్ట్ చేయడు. ఇలా మన రాష్ట్రం తో పాటు వేరే రాష్ట్రాల్లో కూడా భారీగా డబ్బులు వసూలు చేసినట్లు అతనిపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఆంధ్రకు చెందిన కొందరు యువకులు వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు పోలీసులు విచారణ చేపట్టుకున్నారని సమాచారం ఉంది. వార్తలు రాసే విలేకరులపై ఇతను గ్రూపుల్లో అసభ్యకరంగా పోస్టులు పెట్టి విలేకరులకు ఇబ్బందులు గురి చేస్తున్నాడు. ఖమ్మం జిల్లా సిపి ఈ ఇతని వ్యవహారంపై చాలా సీరియస్ గా ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలానికి చెందిన విలేకరి అతనిపై కూడా కేసు పెట్టారు. ఇప్పటికైనా పెద్ద మొత్తంలో పశువులకు పాల్పడుతున్న యూట్యూబ్ నిల్వకుడిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని బాదితులు కోరుకుంటున్నారు.

# అధిక ధరలతో మినరల్ వాటర్ అమ్మితే చర్యలు తప్పవు

**-మినరల్ ప్లాంట్ కు ట్రేడ్ లైసెన్సు తప్పనిసరి.**

**-ధరల నియంత్రణ చేయాల్సిందే.**



ఏన్కూర్, నేటి శుభోదయ::మినరల్ వాటర్ ను అధిక ధరలతో విక్రయిస్తున్నట్లు ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు అందడంతో మండల అధికారులు బుధవారం మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతోప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.మినరల్ వాటర్ ను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారుల హెచ్చరించారు. గ్రామపంచాయతీ నుంచి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా మినరల్ ప్లాంట్ వాటర్ అమ్మితే చర్యలు తప్పవని, అధిక ధరలకు నీటిని విక్రయిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని, ప్రజల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్లాంట్ యజమానులు ధరలు నియంత్రించుకోవాలని సూచించారు. అన్ని ప్లాంట్ యజమానులు తప్పనిసరిగా గ్రామపంచాయతీ నిబంధనలు పాటించాల్సిందేనని, అవసరమైతే మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, ఏమైనా నాణ్యతలోపాలు ఉంటే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో తాహసిల్దార్ సి.హెచ్ .శేషగిరిరావు, ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఎంపీఓ జీవీఎస్ నారాయణ, ప్లాంట్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుపై కాంగ్రెస్ మొండి వైఖరి వీడాలి

**: జుబేర్ పాషా**

**గజ్వేల్‌లో బీఆర్ఎస్ భారీ రైతు దీక్ష, వంటావార్పు**

**చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనాలి: వంటేరు ప్రతాప్ రెడ్డి**




గజ్వేల్, 27 మే 2026 : నేటి శుభోదయ:ధాన్యం కొనుగోళ్లపై కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద భారీ రైతు దీక్ష, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా పాల్గొని మాట్లాడుతూ గజ్వేల్ సభకు వస్తున్న క్రమంలో రోడ్ల వెంబడి ఎక్కడ చూసినా అకాల వర్షాలకు తడిసిన వడ్ల కుప్పలే దర్శనమిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధికంగా వరి పంటను ఎగుమతి చేసే స్థాయికి వెలుగొందిందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వ్యవసాయ రంగానికి సరైన సమయంలో యూరియా కూడా అందించలేని స్థితిలో ఉందన్నారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు. నిరుపేద రైతులను వెంటనే ఆదుకోకుంటే గజ్వేల్ నియోజకవర్గ రైతులతో కలిసి రాజీవ్ రహదారిని ముట్టడిస్తామని, పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువకులు మరియు గజ్వేల్ ప్రాంత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరంలో పట్టణ సమాఖ్య మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ను టీజీఐఐసి చైర్మన్ టి. నిర్మలారెడ్డి ప్రారంభించడం జరిగినది. నిర్మల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు ఉన్నతికి ఎన్నో ప్రయోజనకరమైన పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది ముఖ్యంగా ఉచిత బస్సు ప్రయాణం పెట్రోల్ బంకులు స్థాపన వడ్ల కొనుగోలు మహిళా శక్తి బజార్ మొదలైనవి అలానే వడ్డీ లేని రుణాలకు గాను బ్యాంకులోను ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పరిమితిని పెంచడం జరిగినది. కోటి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా ఎన్నో ప్రయోజనాలను ప్రభుత్వం సమకూర్చుతుంది. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని






చెప్పడం జరిగింది .ఇట్టి కార్యక్రమమునకు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్స్ కోఆప్షన్స్ సభ్యులు ,టిఎంసి, సీఓలు, ఆర్పీలు, ఓబిలు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి పాడి గేదె మృతి

**: రైతుకు అండగా ఉంటాం - సర్పంచ్ దాసరి విజయలక్ష్మి - యాదగిరి**



వర్గల్, 27 మే 2026 : నేటి శుభోదయ:వర్గల్ మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షం కారణంగా గ్రామానికి చెందిన రైతు ఎర్రవల్లి పెద్ద శ్రీనివాస్ రెడ్డికి చెందిన ఒక పాడి గేదె (బర్రె) మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి సర్పంచ్ దాసరి విజయలక్ష్మి యాదగిరి బుధవారం బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల పాడి పశు వు చనిపోవడం బాధాకరమన్నారు. నష్టపోయిన రైతు కుటుంబానికి ప్రభుత్వం నుండి తగిన ఆర్థిక సహాయం అందేలా శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చనిపోయిన పాడి గేదెకు వెటర్నరీ డాక్టర్ ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించారు. ఈ పరామర్శించిన వారిలో సర్పంచ్‌తో పాటు గ్రామ సెక్రటరీ అంబికా, ఉప సర్పంచ్ సంతోష, వార్డు మెంబర్ సత్యనారాయణ, ఇతర పాలకవర్గ సభ్యులు, వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు ఉన్నారు.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపు పై బి ఆర్ ఎస్ పార్టీ అద్వర్యంలో మాదాపూర్ లో ధర్నా..




మాదాపూర్ నేటి శుభోదయ .. :పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ మాదాపూర్ హైటెక్ సిటీ సర్కిల్‌లో బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి రాయల కార్తీక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహా ధర్నా ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన చేపడుతున్న నాయకులను, కార్యకర్తలను మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారబోయిన రవి యాదవ్, మమత , నిమ్మల రామకృష్ణ గౌడ్, సంగారెడ్డి, శ్రీకాంత్, శ్రీనివాస్, గోప రాజు శ్రీనివాస్ రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలపై పెట్రోల్ భారాన్ని మోపుతున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుంది అని బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# విశిష్ట సేవల్లో ముందున్న శ్రీ అను సేవా ట్రస్ట్..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ : శేరిలింగంపల్లి నియోజకవర్గం లో శ్రీ అను సేవ ట్రస్ట్ హాఫీజ్పేట్ వారి సౌజన్యంతో ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని పలు కాలనీలలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. మియాపూర్ చెరువు దగ్గర ప్రతి మంగళవారం, శుక్రవారం రాగిజావ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు ఏదో ఒక కాలనీలో దోమల తీవ్రతను గుర్తించి దోమల నివారణకు మస్కిటో స్ప్రే చేయడం జరుగుతుంది అని ట్రస్ట్ ఫౌండర్స్ నవీన్ కుమార్, అనుపమ లు తెలిపారు. ఎండలు 40 డిగ్రీలు దాటడంతో వాహనదారులు ఎంత ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో శ్రీ అను ట్రస్టు ద్వారా ఆల్విన్ చౌరస్తాలో 2000 వాటర్ బాటిల్స్ వాహనదారులకు, ట్రాఫిక్ పోలీసులకు దాహం తీర్చడం జరిగిందని, ట్రస్టు ద్వారా విద్య, వైద్యం విషయంలో కూడా ప్రాముఖ్యత చూపుతున్నందున శ్రీ అను సేవా ట్రస్టుకు అశేషమైన ప్రజల స్పందన వస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకి ప్రభుత్వం వచ్చి ఏదో చేస్తుంది అని చూడకుండా ఇంకా పలు కార్యక్రమాలు చేపడతామని ప్రజలకు మంచి చేయడంలో శ్రీ అను సేవా ట్రస్ట్ ముందు ఉంటుందని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రామయ్య, జనప్రియ శివ, కృష్ణ, రామకృష్ణ, హరికృష్ణ, కరుణాకర్, శివ, పద్మజ, గీతా, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన నైనారపు తన్మయి ని అభినందించిన కొరిపల్లి శ్రీనివాస్, షేక్ బాజీ బాబా



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం 32 వ డివిజన్ జహీర్ పుర గుట్టల బజార్ లో నివాసముంటున్న నైనారపు ప్రసాద్ లక్ష్మీ ప్రసన్న కూతురు నైనారపు తన్మయి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదివి ఎస్ ఎస్ సి పరీక్షలకు ప్రిపేర్ అయ్యి 548 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. నైనారపు ప్రసాద్ కూతుర్ని తీసుకొని డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. నైనారపు తన్మయిని శాలువా కప్పి స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విజయానికి పేదరికం ఎప్పుడు అడ్డు కాదని, పట్టుదలతో విజయాలను సాధించవచ్చని ఉన్నతరంగాలకు వెళ్లగలమని ఆయన అన్నారు.తల్లిదండ్రులు మధ్యతరగతి ఎస్సీ మాదిగ కుటుంబానికి చెందిన వారు వారి కూతుర్ని చదివించినందుకు వివిధ కు లో సంఘాలు ప్రజా సంఘాలు ప్రముఖులు అందరూ అభినందించారు. పై చదువుల విషయంపై ఖమ్మం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఉచిత విద్యని అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని చదివించాలని విజ్ఞప్తి చేయనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కుక్కల రామకృష్ణ, ఆర్కే దళిత రత్న పగిడి ముక్కల విజయ్ కుమార్, దళిత రత్న రఘునాథపాలెం మండల అధ్యక్షులు కాంపాటి ఉపేందర్, దళితరత్న దుబాయ్ శ్రీను, రైల్వే ఉద్యోగి టీఎంహెచ్డీ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లిగుండ్ల ముత్తయ్య, స్థానిక డివిజన్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగర నాయకులు తోళ్ళ రాకేష్, తంబర్ల వెంకట కర్ణ, తోళ్ళ శివ, రవి, గోపి తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## వర్షాల పట్ల అధికారులు జాగ్రత్తలు వహించాలి.

:ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ.



ఏన్కూరు, నేటి శుభోదయ:వర్షాల పట్ల అధికారులు జాగ్రత్తలు వహించాలని మండల అభివృద్ధి అధికారి పల్లి భాగ్యశ్రీ కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఆమె మండలాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అధికారులు ముందస్తు గాలి దుమారాలు, వర్షాల వల్ల వాగుల వద్ద పాటించే జాగ్రత్తలను పాటించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఇంటింటికి తిరిగి విద్యుత్ షాక్ ల వల్ల కలిగే నష్టాల గురించి వివరించాలని కోరారు. విద్యుత్ అధికారులు విద్యుత్ పోల్స్ వద్ద జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ అధికారులు మంచినీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మంచినీటి సౌకర్యాన్ని ఎక్కడ ఆటంకం కలిగించకుండా చూడాలని కోరారు. మండల ప్రజలు వర్షాలు వల్ల వాగులు, చెరువుల వద్దకు వెళ్ళరాదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీఓ జీవీఎస్ నారాయణ, ఎంఈఓ నాగిరెడ్డి, పిహెచ్సి వైద్యులు బాలకృష్ణ, ఏవో నరసింహారావు, పంచాయతీరాజ్ ఏఈ సూర్యనారాయణ,ఐసిడిఎస్ సూపర్వైజర్లు భవాని, బక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో
## నూతనంగా ఆధునిక 93 లక్షలతో వీధి దీపాలు




నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:బుధవారం గాంధీ చౌక్ వద్ద నిధుల నుండి చేపట్టబోయే పని " కోహీర్ బేస్ నుండి దుర్గమ్మ దేవాలయం మరియు ఆత్మకూర్ గౌని నుండి సిద్దాపూర్ గౌని వరకు నూతన ఆధునిక వీధి దీపాల ఏర్పాటు - రూ.93.00 లక్షలు" కిగాను చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి గారిచే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి తదనంతరం సిద్దాపూర్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు మరియు బక్రీద్ పండుగకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాలకు గాను శ్రీయుత చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు, పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ కమిషనర్ మరియు పురపాలక సిబ్బంది హాజరు కావడం జరిగింది

## అటవీ భూముల సమస్యలపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు:



వరంగల్ ప్రతినిధి, మే 27 (నేటి శుభోదయ):జిల్లాల్లో అటవీ భూములను సంబంధించిన సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలు పర్యటించి అటవీ భూముల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఝల్లి, తిమ్మరాయినిపహాడ్, ఎల్లాయిగూడెం గ్రామాల పరిధిలో ఉన్న భూములను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణి కలిసి కలెక్టర్ కి భూముల వివరాలను వివరించారు. గ్రామాల్లో భూముల హక్కులు సాగు పరిస్థితులు.. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.స్థానిక రైతులు తమ సమస్యలకు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములకు సంబంధించి హక్కుల సమస్యలు ఎదురవుతున్నాయి అని వాటి పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. రైతుల సమస్యలను ఓర్పుతో విన్న కలెక్టర్ అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భూముల విషయంలో ఎలాంటి అయోమయం లేకుండా రెవెన్యూ అటవీ శాఖలు సమన్వయంతో పని చేయాలి అని ఆమె సూచించారు. గ్రామాల వారీగా పూర్తి వివరాలు సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు . ఈ పర్యటనలో డీసీఓ నీరజ, చెన్నారావుపేట మండల తతహసీల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఏడీ సర్వే ల్యాండ్ శ్రీనివాస్, ఇతర రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## క్రీడా బహుమతుల ప్రదానోత్సవం కి
## మంత్రి వాకిటి శ్రీహరి కి ఆహ్వానం



**మియాపూర్ నేటి శుభోదయ .. :మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , సి వో ఈ సి వ్యవస్థాపకులు మానస్ ముత్తవరపు లు బుధ వారం తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్యశాఖ, క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి, మియాపూర్ లో నిర్వహించే ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వంశీ, రమేష్, చారి, సాయి తదితరులు పాల్గొన్నారు.**

## చెరువులో నీటి ని తీస్తే చర్యలు
## తప్పవు చెరువుల పై గస్తీ ఏర్పాటు చేశాం

- పోలీసులకు, మత్స్యశాఖ అధికారులకు ఫిర్యాదు
- ఇరిగేషన్ డీఈఈ మన్మధరావు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: చెరువు లలో చేపల వేట కోసం నీటిని విడుదల చేస్తే చర్యలు తప్పవని నేలకొండపల్లి ఇరిగేషన్ డీఈఈ మనధ్మధరావు హెచ్చరించారు. మండలం లోని మంద్రాజుపల్లి, నేలకొండపల్లి కట్టలమ్మ చెరువు నీటిని తరలించే విషయం పై ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో బుధవారం చెరువు వద్ద కు వెళ్లి చెరువు నీటి విడుదల కోసం తీసిన యూటీలను తిరిగి బంద్ చేయించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెరువులలో నీటి ని అక్రమంగా తరలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా నీటిని తరలిస్తే వారి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెరువు నీటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని పేర్కొన్నారు. మత్స్య సొసైటీ పాలకవర్గాలతో పాటు, స్థానిక రైతులు కూడ నీటిని కాపాడుకోవాలని సూచించారు. ఎక్కడైనా నీటిని అక్రమంగా తరలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. చెరువు నీటిని కాపాడేందుకు ఇరిగేషన్ సిబ్బందీ ని రాత్రి పూట గస్తీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెరువులలో నీటిని తరలించకుండా రాత్రి, పగలు తమ సిబ్బంది కాపాలా కాస్తున్నారని పేర్కొన్నారు. చెరువులలో నీటి ని అక్రమంగా విడుదల చేస్తున్నారని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా నీటిని విడుదల చేయకుండా సొసైటీ పాలకవర్గాల సభ్యులకు సూచనలు చేయాలని ఫిషరీష్ అధికారులకు లేఖలు వ్రాసినట్లు తెలిపారు. తూముల మీద చేయ్యేస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ఇరిగేషన్ జేఈ లు నరేష్, మధీన, సిబ్బంది పాల్గొన్నారు.

## 30వ డివిజన్ లో ఉచితంగా
## పచ్చడి మామిడికాయలు పంపిణీ

- ముఖ్యఅతిథిగా డిసిసి ఖమ్మం కార్పోరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో త్రీ టౌన్ ఏరియా 30వ డివిజన్ అధ్యక్షులు అర్వపల్లి శివ కుమార్ , కాంటెస్టెడ్ కార్పొరేటర్ అర్వపల్లి స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పచ్చడి మామిడికాయల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి ఖమ్మం కార్పోరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొని పంపిణీ చేయడం జరిగింది . డివిజన్ లోని 1500 కుటుంబాలకు ఇంటికి 20 చొప్పున పచ్చడి మామిడి కాయలను అందజేశారు . ఈ సందర్భంగా దీపక్ చౌదరి మాట్లాడుతూ యూత్ అండ్ డైనమిక్ నాయకుడు అర్వపల్లి శివ కుమార్ వారి సతీమణి స్వాతి డివిజన్ ప్రజల యొక్క అభిమాన ఆదరణ ఆశీస్సులతో ముందు ముందు ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు . కరోనా టైం లో వారు చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు . గత ఐదు సంవత్సరాలు నుండి ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా పచ్చడి మామిడి కాయలు పంపిణీ చేయడం జరుగుతుందని శివ తెలియజేశాడు . డివిజన్ ప్రజలు వారి కుటుంబ సభ్యుల్లో ఒకరిగా నన్ను ఆదరించి నా వెన్నంటే ఉంటూ నేను చేసే పలు సేవా కార్యక్రమంలో నాకు అండగా ఉన్నందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోసూరు ప్రసాద్ , వైస్ ప్రెసిడెంట్ కోనేటి నారాయణ , డివిజన్ మహిళా నాయకురాలు సట్టు మంగ , డివిజన్ మహిళా విభాగం కొత్త జ్యోతి , స్పందన , యామిని , కొప్పుల మాలతీ , కొప్పుల రమాదేవి డివిజన్ ముఖ్య నాయకులు దారావత్ శివ కుమార్ , చల్ల ఉపేందర్ , చింతల వెంకన్న , కొప్పుల రాము , అర్వపల్లి అశోక్ , బొగ్గారాపు చైతన్య తదితరులు పాల్గొన్నారు .



## ఇందిర మహిళ శక్తి భవనం పనులను
## ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



నేటి శుభోదయ, సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట మండలంలోని మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవనం పనులను టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం డ్వాక్రా రుణాలను 5 లక్షల నుండి పది లక్షల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మండల అధ్యక్షుడు ఒగ్గ శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు యశ్వంతరావు, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మధు, చారి, గోపాల్ నర్సింలు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాగరాజుగౌడ్ గ్రామ సెక్రెటరీ మహిళా సమైక్య సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ సహాయ నిధి అందించిన

: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



వరంగల్ ప్రతినిధి, మే 27 (నేటి శుభోదయ)పేద వర్గాల ప్రజలు అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకుకోవడానికి అయ్యే వైద్య ఖర్చులతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తెలిపారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఓ సిటీలో గల క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సుమారు రూ" 50 లక్షల రూపాయల విలువగల 83 చెక్కులను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పంపిణి చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తూ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో సిఎం సహాయ నిధికి ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స కోసం వైద్య ఖర్చులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేద వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో కంటే ఎక్కువగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కొండా మురళి తెలిపారు.

## అనూష మహేష్ యాదవ్ ను
## కలిసిన డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నూతన కమిటీ సభ్యులు



హఫీజ్ పేట్ నేటి శుభోదయ ..:హఫీజ్‌పేట్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నూతన కమిటీ సభ్యులు మే 27న హఫీజ్‌పేట్లోని వారి నివాసంలో బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, కాంపౌండ్ వాల్ నిర్మాణం, ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాలపై చర్చించారు. కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరగా, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తనవంతు సహకారం అందిస్తానని మహేష్ యాదవ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సలహాదారు వంశీ, ఉపాధ్యక్షురాలు చంద్రకళ, జాయింట్ సెక్రటరీ బి.రాజు, ఖజాంచి ఆనంద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవరాజ్‌తో పాటు కమ్యూనిటీ సభ్యులు శ్రీదేవి, ప్రమీల, లావణ్య, అనిల్, వెంకటేష్, కృష్ణ నాయక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.కాలనీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కమిటీ సభ్యులంతా సమిష్టిగా పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## జూన్ 3,4 తేదీలలో పాత పార్సెల్స్ వేలం

ఖమ్మం , నేటి శుభోదయ :: ఖమ్మం కొత్త బస్టాండ్ లో గల కార్గో పార్సెల్ కొరియర్ సర్వీస్ కౌంటర్లో తీసుకెళ్లని వస్తువులను వేలంపాట నిర్వహించనున్నట్లు టీజీయస్ ఆర్టిసి ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లా లాజిస్టిక్ మేనేజర్ కే వెంకటనారాయణ ఒక ప్రకటన లో తెలియ జేశారు. ఎలక్ట్రికల్ వస్తువులు, ఐరన్, ద్విచక్ర వాహన విభాగాలు, ఆటోమొబైల్స్,దుస్తులు ప్లాస్టిక్ ఐటమ్స్, ఫెర్టిలైజర్స్ జెసిబి స్పేర్ పార్ట్స్,డెకోలం సీట్స్,వాటర్ ఫిల్టర్ కాయిల్స్ మొదలైనవి ఉన్నవి అని అన్నారు వేలంపాట జూన్ 3,4 తేదీలలో రెండు రోజులపాటు ఖమ్మం కొత్త బస్టాండ్ కార్గో ఆవరణంలో ఉదయం 11 గంటల నుండి ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. మందస్తు డిపాజిట్ చెల్లించాల్సిన అవసరం లేదని ఈ బహిరంగవేలం లో ఎవరైనా పాల్గొనవచ్చు అని తెలియజేశారు.

## కాలనీల భద్రత కోసం వీధి దీపాల ఏర్పాటు..

ప్రత్యేక చొరవ తీసుకున్న ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి నేటి శుభోదయ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ మరియు సిద్ధిక్ నగర్ కాలనీలలో డివిజన్ నాయకుడు ఆంజనేయులు సాగర్ దాదాపు అన్ని ప్రాంతాల్లో వీధి దీపాలను స్వయంగా దగ్గరుండి ఏర్పాటు చేయించారు.ఈ వీధి దీపాల ఏర్పాటు వల్ల రాత్రి సమయంలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ఎలాంటి భయాందోళనలు లేకుండా సురక్షితంగా సంచరించే అవకాశం కలుగుతోందన్నారు. చీకటి కారణంగా చోటుచేసుకునే అసౌకర్యాలు, ప్రమాదాలు మరియు అవాంఛనీయ ఘటనలను నివారించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు.అంజయ్య నగర్ డివిజన్లో కొన్ని ప్రాంతాల్లో వెలుగుల కొరత కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గుర్తించి, ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. కాలనీల్లో భద్రతా వాతావరణం ఏర్పడటంతో పాటు ప్రజలకు సౌకర్యవంతమైన పరిస్థితులు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు

## బక్రీద్ పండుగ త్యాగం, సేవా భావానికి ప్రతీక

: మాజీ ఎంపీ నామ

- బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన : మాజీ ఎంపీ నామ
- ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి బీఆర్ఎస్ కృషి : మాజీ ఎంపీ నామ



ఖమ్మం, నేటి శుభోదయ ::: త్యాగం, సేవా భావానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ సమాజంలో సోదరభావం, ప్రేమ, శాంతి సామరస్యాలను మరింత పెంపొందించాలని తెలిపారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చిందని ఆయన తెలిపారు. పేద ముస్లిం యువతుల వివాహాలకు షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విదేశీ విద్య పథకం ద్వారా ఉన్నత చదువులకు అవకాశాలు కల్పించడంతో పాటు మసీదులు, ఖబర్‌స్థాన్‌ల అభివృద్ధికి నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో జీవించేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసిందని నామ తెలిపారు. మత సామరస్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

## - పెవిలియన్ గ్రౌండ్ నందు
## మట్టి పిడతల్లో పక్షులకు నీళ్లు ఏర్పాటు

- యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ



ఖమ్మం, నేటి శుభోదయ ::: వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పక్షుల దాహార్తిని తీర్చేందుకు యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ మట్టి పిడతల్లో నీళ్లు ఏర్పాటు చేశారు. పెవిలియన్ గ్రౌండ్ లో పలుచోట్ల చెట్లకు మట్టి పాత్రల్లో నీళ్లు నింపి పక్షులకు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కత్తి నెహ్రూ గౌడ్, షేక్ జాఫర్ మాట్లాడుతూ ఎండాకాలంలో పక్షులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల ముందు చిన్న పాత్రల్లో అయినా నీళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జీవరాశులను కాపాడటం ప్రతి మనిషి బాధ్యత అని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈరోజు బుధవారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్ లో వాకర్స్ అసోసియేషన్ సహకారంతో యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి పిడతల్లో పక్షులకు నీళ్ళు ఏర్పాటు కార్యక్రమం నిర్వహించడం జరుగిందని తెలిపారు. పక్షులకు నీళ్ళు ఏర్పాటు చేసిన యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ సభ్యులను స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నడక సాదకులు అభినందించారు. మరింత మంది ముందుకు వచ్చి పక్షులకు నీళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్ డైవర్సిటి స్వచ్ఛంద సంస్థ వైస్ ప్రెసిడెంట్ వి.డి.ఐ.జయరాజు, ట్రెజర్ బోగా గిరి, సహాయ కార్యదర్శి రాకమ్ శ్యాం బాబు, సంస్థ స్థాపక సభ్యులు యం.డి.బషీర్ అహ్మద్, మంద వెంకటేశ్వర్లు, 45వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బుడిగెం శ్రీనివాస్, పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ కమిటీ సభ్యులు రామనాథం, విజయ్, దామోదర్ రెడ్డి, చంద్ర శేఖర్, వెంకట్, శ్రీనివాస్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నర్సింహారావు, గోవింద రావు, హరి, రమ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నేను ఆడా ఉంటా .. ఈడా ఉంట..

**అధికార, ప్రతిపక్ష నేతగా ఎమ్మెల్యే వీర్లపల్లి ద్విపాత్రాభినయం.. ఎమ్మెల్యే అడుగుజాడల్లోనే కాంగ్రెస్ శ్రేణులు..! సిద్దాపూర్ ఎకో టౌన్ పై అధికార పార్టీదే పోరాటం.. ప్రభుత్వ నిర్ణయం పై కొత్తూరు మండల ప్రజలకు అండగా ఎమ్మెల్యే.. ఉప ముఖ్యమంత్రికి, జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రాలు.. డంప్ యార్డ్ ఎట్టి పరిస్థితుల్లో రానివ్వను అంటున్న ఎమ్మెల్యే అధికార పార్టీ దిపాత్రాభినయంపై "ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి" సైతం వ్యాఖ్యలు..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 27 : సాధారణంగా అధికార పార్టీ నాయకులు తప్పు చేస్తుంటారు.. ప్రతిపక్ష నాయకులు పోరాటం చేస్తుంటారు.. ఇక్కడ మాత్రం అధికారపక్షం నేనే.. ప్రతిపక్షం నేనే.. అంటున్నారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. నేను తెలుగు భాష లెక్క.. ఆడా ఉంటా.. ఈడా ఉంటా.. అని చెప్పకనే చెప్తున్నారు.. శ్రీకృష్ణ పాండవీయంలో కృష్ణుడిలా అటు నేనే.. ఇటు నేనే అంటున్నారు.. విషయం ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది... సిద్దాపూర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఎకో టౌన్ విషయంలో ప్రతిపక్షాలు మౌన పాత్ర పోషిస్తుంటే కాంగ్రెస్ నాయకులు ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో ఎకో టౌన్ యూనిట్ ను ఏర్పాటు చేయకూడదు అంటూ అధికార పార్టీ నాయకులే పోరాటం మొదలుపెట్టారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా వారికి అండగా నిలిచి ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, హెచ్ఎండిఏ కమిషనర్ కర్ణన్ అధికారులను కలిశారు. అటు క్షేత్రస్థాయిలో ఇటు మరో స్థాయిలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులే రంగంలోకి దిగి "గాయ్ గాయ్" చేస్తుండడంతో ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు అధికార పార్టీ నాయకులే ప్రతిపక్ష పోషిస్తున్నారని ప్రతిపక్షం ఎక్కడ ఉందని అసలు అధికార పార్టీకి అవగాహన ఉండే చేస్తున్నారా అని ఆయనే స్వయంగా మీడియా సమావేశంలో వ్యాఖ్యలు చేయడం తన అభిప్రాయం వ్యక్తం చేయడం లాంటి సందర్భాలు నెలకొన్నాయి. అసలు ఈ పోరాటం పూర్వపరాలను ఒకసారి పరిశీలిస్తే..

### ఇదీ ప్రతిపాదన..

కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామ పరిధిలో 340 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గతంలో నిరుపేదలకు వ్యవసాయం చేసుకునేందుకు ఇచ్చిన ఈ భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రూ. 10 లక్షల చొప్పున పరిహారాలు ఇచ్చి ఆ భూములను ఇండస్ట్రియల్ పార్క్ కోసం స్వాధీనం చేసుకుంది. ఇక్కడ ఆహార ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేస్తామని అప్పట్లో ప్రకటించారు. తర్వాత ఆ ప్రభుత్వం పడిపోవడంతో ప్రాజెక్టు ముందుకు కదలలేదు. భూమి అలాగే ఉండిపోయింది. అయితే తాజాగా ఇక్కడ ఎకో టౌన్ ఏర్పాటు చేసి హైదరాబాద్ శివారులోని జవహర్ నగర్ లో గల చెత్తను ఇక్కడికి తీసుకువచ్చి ఇక్కడ వర్మీ కంపోస్ట్, ప్లాస్టిక్ తయారీ వంటివి చేపట్టి వ్యర్థపదార్థాలను సద్వినియోగం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. ఢిల్లీలో జరిగిన టీజీఐఐసీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఈ ప్రతిపాదన తెచ్చారు. అప్పటినుంచి కొత్తూరు మండలంతో పాటు మహేశ్వరం, కేశంపేట మండలాలలో కూడా నిప్పు రాజుకుంది. ఇక్కడ డంప్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఈ మూడు మండలాల గ్రామాలకు విపరీతమైన నష్టం ఏర్పడే అవకాశం ఉంది. అంతేకాకుండా జహంగీర్ పీర్ దర్గా, అనంత పద్మనాభ స్వామి, వేణుగోపాల స్వామి ఆలయం వంటి పవిత్ర క్షేత్రాలు, 1500 మంది విద్యార్థులు చదివే గురుకులం, ట్రైబల్ స్కూల్ ఈ ప్రాంతంలో ఉన్నాయి. దీనివల్ల నష్టం జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఉద్యమానికి పూనుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఎకో టౌన్ ఏర్పాటు చేయకూడదని తీర్మానించారు. దీనికి కాంగ్రెస్ పార్టీకి చెందిన అధికార నాయకులే ప్రతినిధి వహిస్తుండడం విశేషం.. కట్ చేస్తే..



### రంగంలోకి ఎమ్మెల్యే..

సాధారణంగా ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు ప్రతిపక్షాలు రంగంలోకి దిగి యుద్ధం మొదలు పెడతాయి. అధికార పక్షాన్ని కడిగేసి సమస్యల పై పోరాటం చేస్తాయి. కానీ ఇక్కడ దీనిని మొట్టమొదట కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యతిరేకించారు. అందులో ఎమ్మెల్యే కూడా ఉన్నారు. ఇక్కడి ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే ఈ ఎకోటౌన్ ప్రతిపాదన విరమించుకోవాలని ఆయన ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్కను కలిసి వెల్లడించారు. అదేవిధంగా జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ను కూడా కలిసి వినతి పత్రం అందించారు. ఈ వ్యవహారంపై ఆందోళన చేపట్టి జిల్లా కలెక్టర్ ను, ఆర్డీవోను, తనను కలిసిన గ్రామస్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది రాకుండా చర్యలు తీసుకుంటానని ఆయన గట్టి హామీ ఇచ్చారు. స్వయంగా ఎమ్మెల్యే, అధికార పార్టీ రంగంలోకి దిగి ఈ వ్యవహారంపై పోరాటం మొదలుపెట్టడంతో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి ప్రతిపక్షాల్లో నెలకొంది. తాము చేయాల్సిన పనిని కూడా అధికారపక్షమే చేస్తుండడంతో మౌనంగా ఉండిపోవడం ప్రతిపక్షాలవంతైంది. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అండగా కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ సర్పంచులు కూడా రంగంలోకి దిగడంతో ఉద్యమం రోజురోజుకు ఉధృతం అవుతుంది. ఈ విషయంలో పార్టీ గీర్టీ జాంతానే అవసరమైతే తమ పదవులకు రాజీనామా చేస్తామని ఎమ్మెల్యేతో సహా ఇతర గ్రామ సర్పంచులు తదితర పార్టీ నాయకులు ప్రకటించడం సంచలనం రేకెత్తిస్తుంది. ఎమ్మెల్యే అంతటి వ్యక్తి తమకు అండగా ఉండడంతో ప్రజలు దీనిని ఎదిరించి అనుకున్నది సాధించగలుగుతాం.. అనే నమ్మకంతో కనిపిస్తున్నారు.

### అధికార - ప్రతిపక్షం వారేనా..

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యవహారంలో అధికార పార్టీ నాయకుల తీరుపై మహబూబ్ నగర్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కూడా ఆశ్చర్యకరమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులకు అవగాహన ఉందో లేదో తెలియదు కానీ వారే ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారు అని ఇటీవల మీడియా ముందు పేర్కొనడం బట్టి చూస్తే ప్రతిపక్షాన్ని సందిగ్ధంలో పెట్టడమే అధికార పార్టీ తీరని చెప్పకనే చెబుతుంది. ఎమ్మెల్సీ భావించినట్టు అధికార పార్టీ నాయకులకు అవగాహన ఉన్నా లేకపోయినా ఈ క్రెడిట్ మాత్రం ప్రతిపక్షాలకు దక్కకుండా అధికార పార్టీ నాయకులే ముందడుగు వేసి డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమంలో ముందుకు సాగుతున్నారు. అంటే కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీకి అవకాశం రాజకీయంగా ఇవ్వడం లేదని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది. ఎమ్మెల్సీ మీడియా ముందే స్వయంగా ప్రతిపక్ష తీరును నర్మగర్భంగా తప్పు పట్టినట్టు కూడా కనిపిస్తుందనీ రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు..

# కొబ్బరి మొక్కలు దగ్ధం



ఏన్కూర్, నేటి శుభోదయ:ఏన్కూరు మండలంలోని గార్లఒడ్డు గ్రామంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రైతు భూక్య లాలు సాగు చేస్తున్న సుమారు మూడు ఎకరాల గట్లపై నాటిన సుమారు 100 కొబ్బరి మొక్కలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అలాగే వ్యవసాయానికి ఉపయోగించే పైపులు, మోటారు, స్టార్టర్ కూడా కాలిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే వ్యవసాయ అధికారి నరసింహారావు, పోలీసు సిబ్బంది ఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతుకు తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కొందుర్గు మండలం పాత ఆవిర్యాల గ్రామంలో పంచాయతీ భవనం ప్రారంభం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 27:అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్వరలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గు మండలం ఆగిర్యాల గ్రామంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొని భవనాన్ని స్థానిక సర్పంచ్ యాదమ్మ తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. డి.ఎం.ఎఫ్.టికి చెందిన రూ. 25 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. సొంత భవనాలు లేక పలు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే సొంత భవనాలు నిర్మించిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎక్కడ కూడా ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ సర్పంచి యాదమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదమ్మ నేతలు కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మండల నాయకులు తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉన్నాజీపేట్ గ్రామంలో హిజ్రాల రాకపై నిషేధం గ్రామ పంచాయతీ గ్రామ కమిటి తీర్మానం




(నిజామాబాద్ రూరల్ ధర్పల్లి నేటి శుభోదయ ప్రతినిధి )నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం ఒన్నాజీపేట్ గ్రామంలో హిజ్రాల రాకను నిషేధిస్తూ గ్రామ అభివృద్ధి కమిటీ (ఎఐజ) మరియు గ్రామ పంచాయతీ సంయుక్తంగా నిర్ణయం తీసుకున్నాయి. గ్రామస్తులు వ్యక్తం చేసిన ఆవేదన ప్రకారం... గ్రామాల్లో జరిగే పెళ్ళిళ్ళు, గృహ ప్రవేశాలు, మరియు ఇతర శు భకార్యాల సమయంలో హిజ్రాలు వచ్చి వేలాది రూపాయలు డిమాండ్ చేస్తూ తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో, వారి ఆగడాలను అరికట్టేందుకు గాను, హిజ్రాలను గ్రామంలోనికి రానివ్వకూడదని గ్రామ పంచాయతీ మరియు గ్రామ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. .

# కొత్తూరు లో ఈ అండర్‌పాస్ కష్టాలు తీరేనా ..

**మళ్లీ మొదటికి వచ్చిన కొత్తూరు అండర్‌పాస్ సమస్య చినుకు పడితే చాలు.. నీట మయం అవుతున్న అండర్‌పాస్.వాహనదారులకు నరకయాతనగా మారిన కొత్తూరు అండర్‌పాస్.ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో ప్రయాణికులు.దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు తప్పని తిప్పలు ప్రజల ఇబ్బందులు పట్టించుకునేది ఎవరూ లేరా.. నీట మునిగిన అండర్‌పాస్.. ట్రాఫిక్‌కు భారీ అంతరాయం.వర్షం వస్తే చాలు.. మూసివేత దిశగా కొత్తూరు అండర్‌పాస్.ప్రజల ప్రాణాలతో చెలగాటమా.. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం**





షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 27:కొత్తూరు పట్టణ ప్రజలకు అండర్‌పాస్ సమస్య మళ్లీ తలనొప్పిగా మారింది. స్వల్ప వర్షం కురిసినా చాలు అండర్‌పాస్ పూర్తిగా నీటితో నిండిపోతుండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం కురిసిన వర్షానికి కొత్తూరు అండర్‌పాస్ పూర్తిగా జలమయం కావడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.దూర ప్రాంతాల నుంచి వచ్చే వాహనదారులు ఎటు వెళ్లాలో తెలియక అయోమయంలో పడుతున్నారు. స్థానికులు కూడా ప్రత్యామ్నాయ మార్గాల కోసం తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర పనుల కోసం వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతున్నా అధికారులు మాత్రం శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అండర్‌పాస్‌లో పేరుకుపోయే వర్షపు నీటిని వెంటనే తొలగించే చర్యలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."చినుకు పడితే చాలు అండర్‌పాస్ మూసివేతేనా.." అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన అండర్‌పాస్ ప్రజలకు ఉపయోగం కంటే ఇబ్బందులే ఎక్కువగా కలిగిస్తోందని వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అండర్‌పాస్‌లో నీరు నిల్వ ఉండకుండా శాశ్వత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రైతాంగ పోరాటానికి సిద్ధం!

**సిద్ధాపూర్ డంప్ యార్డ్ ప్రతిపాదనపై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ స్పందన. కొత్తూరు పాపిరస్ రిసార్ట్ లో బిఆర్ఎస్ నేతలతో సమావేశం. అఖిలపక్షంతో కలిసి ఆందోళనలు ఉదృతం చేస్తామని ప్రకటన..**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిది మే 27:రైతంగా పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు సిద్ధంగానే ఉంటుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. కొత్తూరు పాపిరస్ రిసార్ట్ లో బిఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పారిశ్రామికీకరణలో భాగంగా సిద్దాపూర్ శివారులో ప్రభుత్వ భూములతో పాటు పేద రైతులకు అసైన్ చేసిన భూములను సేకరించేందుకు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. మొదట ఈ ప్రతిపాదనను నేను వ్యతిరేకించాను. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుతో స్థానిక రైతులతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందని అప్పటి అధికారులు వివరించడంతో అయిష్టంగానే ఒప్పుకున్నాను. రైతులు తామంతట తాముగా భూములు అప్పగిస్తేనే తీసుకోవాలని కండిషన్ పెట్టాను. తదనంతరమే భూసేకరణ చేపట్టి టీజీఐఐసీకి అప్పగించాము.కాలుష్యకారక పరిశ్రమలతో ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోయారని టీజీఐఐసీకి అప్పగించిన భూముల్లో ఐటి హబ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని చెబితే నాడు ఎన్నికల సమయంలో షాద్ నగర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు.అంతకుముందు ఎయిమ్స్ కళాశాల కోసం సిద్దాపూర్ భూములను నాటి మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ టికే శ్రీదేవితో కలిసి పరిశీలించాము. ఇలా.. ఏ పని చేసినా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాటి ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల రూపకల్పన సాగింది. కానీ....... కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే సిద్దాపూర్ భూముల్లో పరిశ్రమలు కాకుండా చెత్త డంపింగ్ యార్డ్ కు ప్రతిపాదించడం ఇక్కడి రైతులను మోసగించడం కిందికే వస్తుంది. ఉపాధి కల్పించడం చేతకాకపోతే రైతుల భూములను తిరిగి ఇవ్వండి. లేదా మరో రైతాంగ పోరాటానికి సిద్దాపూర్ వేదిక అవుతుంది.." అని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. సిద్దాపూర్ డంపు యార్డ్ ప్రతిపాదనపై బుధవారం కొత్తూరులోని ప్యాపిరస్ రిసార్టులో బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డంపు యార్డుకు వ్యతిరేకంగా అవసరమైతే అఖిలపక్షంతో కలిసి పోరాటం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. అధికార పార్టీ నేతలు సైతం దీనిని వ్యతిరేకిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని ఆయన సూచించారు. ప్రతిపాదిత భూములకు ఆనుకొని ఎస్టీ గురుకుల కళాశాల, పాఠశాల, సమీపంలో పవిత్ర పుణ్యక్షేత్రం జేపీ దర్గా, పీ అండ్ జీ లాంటి మల్టీ నేషనల్ పరిశ్రమలు ఉన్నాయని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల పరిశ్రమలు తరలి వెళ్లే అవకాశం ఉందని, వేలమంది ఉపాధి కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఫ్యూచర్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో దంపు సిటీ ఏర్పాటు చేయడం సబబు కాదని వివరించారు. ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో.. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, పార్టీ సీనియర్ నేతలు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, మండల అధ్యక్షుడు మెండే కృష్ణ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వద్దే బాలయ్య, వద్దే మహేష్, మాజీ కౌన్సిలర్లు నరసింహ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, గోపాల్ గౌడ్, నేతలు గోవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మిట్టు నాయక్, గోపాల్ నాయక్, కళ్ళెం నరసింహారెడ్డి,, ఓం ప్రకాష్, కడాల శ్రీశైలం, రవి నాయక్, శ్రీను చారి, వెంకటేష్ సిటీకేబుల్, జోగు బాలరాజు, కుమ్మరిగూడ వెంకటేష్, ఆంజనేయులు, ప్రవీణ్, లక్ష్మయ్య, దన్నాడ జంగయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ రాష్ట్ర డిజిపి సి.వి ఆనంద్ ఐ.పీ.ఎస్ ని కలిసిన జర్నలిస్టులు..



**శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. :తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆఫీసులో సి.వి ఆనంద్ ఐ.పీ.ఎస్ ని కలిసిన జర్నలిస్టులు, ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగ ఎటువంటి వివిధ రకాల లా అండ్ ఆర్డర్ సమస్యలపై వారు చర్చించడం జరిగింది , అలాగే కొంతమంది మావోయిస్టులు లొంగిపోయిన ప్రెస్ మీట్ లో వీరు పాల్గొనడం జరిగింది, రాష్ట్రంలో జరిగేటువంటి దాడుల గురించి ముఖ్యంగా జర్నలిస్టులపై కొంతమంది పోలీసులపై, కొంతమంది న్యాయవాదులపై వారి వివరించడంతో రాష్ట్ర డిజిపి వారికి సానుకూలంగా స్పందించారు. సమాజంలో ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని వారు తెలిపారు, ముఖ్యంగా మహిళలపై జరిగే అఘాయిత్యాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని రాష్ట్ర డిజిపి అన్నారు. ఇట్టి సమావేశంలో సీనియర్ జర్నలిస్టు క్రాంతి కుమార్ మరియు దుర్గ భవాని జర్నలిస్ట్ రాష్ట్ర డిజిపి తో పలు అంశాలు చర్చించడం జరిగింది.**

## పెట్రోలు ధరలు కాదు.. ధాన్యం మద్దతు ధర పెంచండి..

షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఆగ్రహం..

సామాన్యుల సహనాన్ని పరీక్షిస్తూ ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తారా..

ధాన్యం మద్దతు ధరకు కేంద్రం ఎందుకు సహకరించదు..

తడిసిన ధాన్యం కూడా మార్కెట్ కొనుగోలు చేస్తుంది..

షాద్ నగర్ మార్కెట్ అభివృద్ధికి రూ.3.89 కోట్లు: ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మే 27:పెట్రోల్ ధరలు పెంచే సామాన్యుల నడ్డి విరిచారు.. సిలిండర్ల ధర పెంచి బడుగు జీవుల బతుకు భారంగా మార్చారు.. ఇప్పుడు బిజెపి నాయకులు ధాన్యం తడిసిపోయిందంటూ మార్కెట్ కు వచ్చి మొసలి కన్నీరు కార్చడం, రాజకీయాలు చేయడం హాస్యాస్పదమని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ప్రస్తుత పరిస్థితులను అధికారులు పాలకవర్గం సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడగా తడిసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేసినట్లు వాళ్లు ఎమ్మెల్యేకు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వారిని అభినందించారు. అనంతరం పలువురు రైతులు కొనుగోలుదారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర కోసం ఎప్పటి నుంచి అడుగుతున్నా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదని, ధాన్యం కొనుగోలుకు కేంద్రం సహకరించడం లేదని, ఇక్కడ నాయకులు మాత్రం డ్రామాలు ఆడడం మొదలు పెడుతున్నారని, ఈ నాటకాలు ప్రజలకు అర్థం అయ్యాయని ధ్వజమెత్తారు. పెట్రోలు ధరలు ఇప్పటికి నాలుగు సార్లు పెంచారని, అదే మద్దతు ధర పెంచి ఉంటే బాగుండేది అని హితువు పలికారు. మార్కెట్లో తడిసిన ధాన్యాన్ని కూడా పాతదర కంటే ఎక్కువగా కొనుగోలు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. రైతులు అరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా మార్కెట్లో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి పాలకమండలితోను, మార్కెట్ కార్యదర్శి తోను ఆయన సమీక్ష నిర్వహించారు. ధాన్యం అమ్మకాలు కొనసాగుతున్నంతకాలం పాలకమండలి రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. మార్కెట్లో రైతుల ధాన్యం తడవకుండా ఉండేందుకు రూ.3.89 కోట్లతో సీసీ ప్లాట్ ఫాం లు, షెడ్ల నిర్మాణం వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ పనులను త్వరితంగా చేపట్టాలని మార్కెట్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో ఫోన్ ద్వారా ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్, సురేష్ గౌడ్, భరత్, వెంకట్ రెడ్డి, నవీన్ కుమార్, మార్కెట్ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు జితేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, రామచంద్రయ్య ,చందు నాయక్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా వారోత్సవాల్లో భాగంగా మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం

-- అభివృద్ధి ప్రణాళికలపై చర్చ



( నేటి శుభోదయ మహేశ్వరం మే 27:)ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో మే 25 నుండి 30 వరకు మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు మండల సమాఖ్య ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎస్.ఈ.ఆర్.పి కార్యక్రమాలపై ఏపీఎం సంతోష్ కుమార్ సమీక్ష నిర్వహించారు.మండల సమాఖ్య ప్రగతి నివేదికను చదివి వినిపించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి ప్రణాళికను సిద్ధం చేశారు.ముఖ్యంగా ఎస్.హెచ్.జి లు,బ్యాంకు రుణాల లక్ష్యాలు, శ్రీనిధి రుణాలు, ఎం.ఎఫ్.ఎం. ఈ లోన్స్,మైక్రో



ఎంటర్ప్రైజెస్, వ్యక్తిగత ఎంటర్ప్రైజెస్ అభివృద్ధిపై మండల స్థాయిలో లక్ష్యాలను ఖరారు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శారదమ్మ హాజరయ్యారు. ఆమె పి.వో.ఎస్.హెచ్ చట్టం గురించి వివరించి,పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ,నిషేధం మరియు పరిష్కారం కోసం ఈ చట్టం అమలులో ఉందని తెలిపారు.ముఖ్యంగా అంగన్వాడీ టీచర్లు,సూపర్వైజర్లు మరియు ఇతర మహిళా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాల్సిన బాధ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం సంతోష్ కుమార్,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, సీసీ లు మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆకుల దంపతులకు అభినందనల వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ :::ఆదర్శ దాంపత్యానికి ప్రతీకగా నిలిచిన ఆకుల వెంకటేశ్వర్లు,సుజాత లకు 37వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కవిరాజనగర్ 11వ డివిజన్ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు ఆకుల వెంకటేశ్వర్లు, సుజాత దంపతుల 37వ వివాహ వార్షికోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి బంధువులు , స్నేహితులు తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మూడు దశాబ్దాలకు పైగా పరస్పర ప్రేమ, నమ్మకం, అనుబంధం, కుటుంబ విలువలతో ఆదర్శ దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఈ దంపతులు ఇలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందాలతో, ఐశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. సామాజిక సేవలో, సంఘ ఐక్యతలో ఎల్లప్పుడూ ముందుండే వెంకటేశ్వర్లు, సుజాత ల దాంపత్య జీవితం మరింత సుఖసంతోషాలతో కొనసాగాలని కోరుకున్నారు.

## రైతుల పేరుతో కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు మానుకోవాలి

– బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 27:షాద్నగర్ ఎమ్మెల్యే మరియు కాంగ్రెస్ పార్టీ రైతుల పేరుతో రాజకీయ డ్రామాలు ఆడటం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.బుధవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ.. పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించాలంటే ముందుగా తెలంగాణలో పెంచిన వ్యాట్ భారం తగ్గించాలని ఆయన స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే అధిక పన్నులు వసూలు చేస్తున్న నిజాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అంగీకరించాలని ఆయన సవాల్ విసిరారు. రైతులను మోసం చేసింది ఎవరు అనేది ప్రజలకు బాగా తెలుసని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఎకరాకు రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు వంద శాతం అమలు చేయలేకపోయారని, అలాగే రూ. 2 లక్షల రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన విమర్శించారు. వాస్తవాలు దాచిపెట్టి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని, రైతుల సమస్యలపై నిజాయితీగా పనిచేయకుండా కేవలం మీడియా స్టంట్స్ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014తో పోలిస్తే వరి మద్దతు ధర సుమారు రూ.1380 నుంచి రూ.2389కి పెరిగిందని, మక్క, జొన్న పంటలు రూ.1400 నుంచి రూ.2400 వరకు పెరిగాయని, పత్తి ధర కూడా గణనీయంగా పెరిగి రైతులకు లాభదాయక స్థాయికి చేరిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 16 రకాల పంటలకు ఎంఎస్పి పెంచి రైతులకు చారిత్రాత్మక మద్దతు అందిస్తుండగా, అంతర్జాతీయంగా ఎరువుల ధరలు పెరిగినా భారీ సబ్సిడీలతో రైతులపై భారం పడకుండా చర్యలు తీసుకుంటోందని ఆయన పేర్కొన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి పని చేయకుండా రాజకీయ విమర్శలకే పరిమితమవుతున్న కాంగ్రెస్ నేతలు ఇకనైనా వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

## సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

: వరంగల్ పోలీస్ కమిషనర్ ...



హనుమకొండ జిల్లా ప్రతినిధి (మౌళి అర్షం) ఏంటి శుభోదయ (మే 26);అప్పగించిన పనులను అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని వరంగల్ సీపీ స్పష్టం చేశారు. సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ విభాగాల్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, హరికృష్ణ లు హనుమకొండ కార్యాలయంలో సీపీ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖ కీర్తిప్రతిష్టలు అధికారుల పనితీరుపైనే ఆధారపడి ఉంటాయన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు



## చింతూరులో అత్యంత ఘనంగా 'మహానాడు'

– రికార్డు స్థాయిలో తరలివచ్చిన కార్యకర్తలు

జేకే ట్రస్ట్ ఆవరణలో డిజిటల్ స్క్రీన్‌పై ప్రత్యక్ష ప్రసారం



చింతూరు, నేటి శుభోదయ ::: చింతూరు తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమం అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు.చింతూరు మండల పార్టీ అధ్యక్షులు ఎండి జమాల్ ఖాన్ ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జ్ ఓ నర్సింహారావు నిమ్మలగూడెంలోని జెకె (జేకే ) ట్రస్ట్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ మహానాడు మహోత్సవానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి రికార్డు స్థాయిలో సుమారు 650 మందికి పైగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలివచ్చారు.

కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు డిజిటల్ పద్ధతిలో ఆన్‌లైన్ హాజరు నమోదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన పెద్ద డిజిటల్ స్క్రీన్‌పై మహానాడు ఆన్‌లైన్ ప్రత్యక్ష ప్రసారాలను, అధినాయకత్వ ప్రసంగాలను నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రద్ధగా వీక్షించి, విన్నారు. కార్యకర్తల భారీ రాకతో ఆడిటోరియం ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది.కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలకు ఉదయం నుండి ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తిని తీర్చడానికి నిరంతరాయంగా మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో హాజరైన ప్రతి ఒక్కరికీ ఘనంగా తేనేటివిందు, భోజన వసతి సౌకర్యాలు కల్పించారు.ఈ మహానాడు కార్యక్రమంలో చింతూరు మాజీ మండల అధ్యక్షులు చింతూరు మండల ముఖ్య నాయకులు, మహిళా నాయకురాళ్లు, వివిధ గ్రామాల ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇంచార్జిలు,బూత్ ఇంచార్జిలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంచలంగా మారిన యూట్యూబర్ నిర్వాకుడి వ్యవహారం

– రోజురోజుకు పెరుగుతున్న బాధితులు

– వాట్సాప్ గ్రూపులో విలేకరిని అసభ్యకరంగా మెసేజ్లు పెట్టిన ఓకే సాయి

– పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చిన విలేకరి

– పరారీలో యూట్యూబర్ నిర్వాకుడు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఓ సర్వసాధారణ వ్యక్తి కోట్లను సంపాదించుకున్నాడు. కాస్తో కూస్తే అనుకుంటే పొరపాటు పడినట్లే. వస్తాంగా ఒకసారి అతని గురించి మాట్లాడుకుంటే అతని తండ్రి రైల్వే కూలి పనులకు వెళ్లేవాడు. కానీ అతని కొడుకు మాత్రం కోట్లను సంపాదించుకున్నాడు.అది కూడా చిన్న వయసులోనే. గత మూడు,నాలుగేళ్ల క్రితం వారికి సరైన వసతిగృహం కూడా లేదు అలాంటిది కారేపల్లి మండల కేంద్రంలో కోట్ల విలువజేసే లిఫ్ట్ ఉన్న ఇల్లు నే ఏకంగా కట్టించుకున్నాడు. అది ఎలా సాధ్యమని మండల ప్రజలు ఆశ్చర్యపోయారు. వివరాలకు వెళితే సూర్య తండాకు చెందిన ఓ సాధారణ కుటుంబంలో పుట్టిన వ్యక్తి ఈరోజు తెలంగాణ రాష్ట్రం తో పాటు వేరే రాష్ట్రాల్లో కూడా అతని మోసాలకు పాల్పడుతున్నాడు. అసలు ఈ వ్యక్తి ఏం చేస్తాడు అంటే యూట్యూబ్ ఛానల్ పెట్టి ఇందులో పరిచయాలు పెంచుకొని మీకు ఉద్యోగం ఇప్పిస్తానంటూ వేలలో డబ్బులు తీసుకుని వారికి ఉద్యోగం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తాడు. ఇలా లక్షల మంది వద్ద నుంచి డబ్బులు వసూలు చేసి చివరికి వారి ఫోన్లను లిఫ్ట్ చేయకుండా తప్పించుకుంటాడు. ఇలా మన రాష్ట్రం తో పాటు వేరే రాష్ట్రాల్లో కూడా భారీగా డబ్బులు వసూలు చేసినట్లు అతనిపై ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఆంధ్రకు చెందిన కొందరు యువకులు వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం ఉంది. వార్తలు రాసే విలేకరులపై ఇతను గ్రూపుల్లో అసభ్యకరంగా పోస్టులు పెట్టి విలేకరులకు ఇబ్బందులు గురి చేస్తున్నాడు. ఖమ్మం జిల్లా సిపి ఈ ఇతని వ్యవహారంపై చాలా సీరియస్ గా ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలానికి చెందిన విలేకరి అతనిపై కూడా కేసు పెట్టారు. ఇప్పటికైనా పెద్ద మొత్తంలో అక్రమాలకు పాల్పడుతున్న యూట్యూబ్ నిర్వాకుడినీ తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని బాదితులు కోరుకుంటున్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ సభకు మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్ రూ.50 వేల ఆర్థిక సహాయం



కేశంపేట, నేటి శుభోదయ:ధర్మ సమాజ్ పార్టీ మద్దతుతో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో "ఎవరి కులం ఎంతో.. వారి కంత వాటా" అనే నినాదంతో ఈ నెల 28న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు జేఏసీ నాయకులు తెలిపారు. సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, హక్కుల సాధన లక్ష్యంగా ఈ సభను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో జేఏసీ అధ్యక్షుడు తోట్ల రాఘవేందర్ ముదిరాజ్, జిల్లా కోఆర్డినేటర్ రాకేష్ మహారాజ్‌లు లేమామిడి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్‌ను కలిసి సభకు ఆహ్వానించి ఆర్థిక సహాయం కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన శ్రీశైలం గౌడ్ సభ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వెంటనే రూ.50 వేల నగదును అందజేశారు. ఆయన సహాయానికి జేఏసీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ బహిరంగ సభకు ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ విశారదన్ మహారాజు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్, పురుషోత్తం, మల్లేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## "ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం"

వాయుపురిలో యూపీహెచ్‌సీ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నేరెడ్ మెట్, మే 27,ప్రభాత వార్త :ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వాయుపురిలో ప్రతిపాదిత యూపీహెచ్‌సీ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తేవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.మల్కాజిగిరి నియోజకవర్గంలోని వాయుపురి కాలనీలో నిర్మించనున్న యూపీహెచ్‌సీ (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) భవనానికి సంబంధించిన స్థలాన్ని బుధవారం ఆయన డీఎంహెచ్‌వో ఉమా గౌరీ, ఎంఆర్వో సీతారాం, ఈఈ లక్ష్మణ్ తదితర అధికారులతో కలిసి సంయుక్తంగా పరిశీలించారు.యూపీహెచ్‌సీ భవనం నిర్మాణం కోసం గత కొంతకాలంగా జిల్లా కలెక్టర్ మనూచౌదరి సహా పలువురు అధికారులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరంతరం చర్చలు జరిపి కృషి చేశారు. ఆయన ప్రత్యేక చొరవతోనే రూ.1.43 కోట్ల నిధులను జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో పనులు ప్రారంభానికి మార్గం సుగమమైంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాయుపురి, పరిసర ప్రాంత ప్రజలకు సమీపంలోనే మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించేందుకు యూపీహెచ్‌సీ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మల్కాజిగిరి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## అటవీ భూముల సమస్యలపై అధికారులకు కలెక్టర్ ఆదేశాలు



వరంగల్ ప్రతినిధి, మే 27 (నేటి శుభోదయ) :జిల్లాల్లో అటవీ భూములను సంబంధించిన సమస్యల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారిఃచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూఛిఃచారువరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాలు బుధవారం జిల్లా కలెక్టర్ సత్య శారద పర్యటించి అటవీ భూముల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఝల్లి, తిమ్మారాయినిపహాడ్, ఎల్లాయిగూడెం గ్రామాల పరిధిలో ఉన్న భూములను సందర్శించి అక్కడి పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి నికిత, నర్సంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి ఉమారాణి కలిసి కలెక్టర్ కి భూముల వివరాలను వివరించారు. గ్రామాల్లో భూముల హక్కులు సాగు పరిస్థితులు.. ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న వివరాలు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.స్థానిక రైతులు తమ సమస్యలకు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అనేక సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములకు సంబంధించి హక్కుల సమస్యలు ఎదురవుతున్నాయి అని వాటి పరిష్కారానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. రైతుల సమస్యలను ఓర్పుతో విన్న కలెక్టర్ అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.భూముల విషయంలో ఎలాంటి అయోమయం లేకుండా రెవెన్యూ అటవీ శాఖలు సమన్వయంతో పని చేయాలి అని ఆమె సూచించారు. గ్రామాల వారీగా పూర్తి వివరాలు సేకరించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు . ఈ పర్యటనలో డీసీఓ నీరజ, చెన్నారావుపేట మండల తతహసీల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, ఏడీ సర్వే ల్యాండ్ శ్రీనివాస్, ఇతర రెవెన్యూ మరియు అటవీ శాఖ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## తలకొండపల్లిలో 108 అంబులెన్స్‌పై ఆకస్మిక తనిఖీ




నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా ఇ ఎం ఇ రాజబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో అత్యవసర పరిస్థితులకు అవసరమైన మందులు,వైద్య పరికరాలు సమృద్ధిగా ఉన్నాయా అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచనలు అందించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగవంతమైన,నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ తనిఖీలో (ఇ ఎం ఇ ) కే. చంద్రయ్య, పైలట్ దీపక్ పాల్గొని తమ సేవలను వివరించారు.108 అంబులెన్స్ లో రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

## రైతుల గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

గుంజపడుగు గ్రామంలోని వడ్ల కొనుగోలు

కేంద్రాన్ని సందర్శించిన మహేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, రఘునందన్ రావు



మంథని, మే-27,నేటి శుభోదయ:రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోస పట్టించుకోకపోవడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, శనిగలు, కందుల కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. బీజేపీ చేపట్టిన "రైతు గోస -- బీజేపీ భరోసా" కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఇప్పటికే 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల్లో లక్షలాది క్వింటాళ్ల ధాన్యం ఇప్పటికీ కుప్పలుగా పేరుకుపోయి ఉందని వారు ఆరోపించారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సొంత నియోజక వర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టిన రైతులపై కాటారం ప్రాంతంలో అక్రమ కేసులు నమోదు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీల కొరత తీవ్రంగా ఉందని వారు తెలిపారు. దీంతో ధాన్యం నిల్వలు కుప్పలు తిప్పలుగా పెరిగిపోతున్నాయని ఈ దుస్థితి వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి, ఎమ్మెల్యేలు పైడి రాకేష్, వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, రాపర్తి సంతోష్, పార్టీ నాయకులు సబ్బాని సంతోష్, సామల అశోక్, బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

